ఈనాడు అనంతపురం

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు

రైతు పక్షాన నిలవండి



కరవు ధాటికి కుదేలవుతున్న కర్షకులను ఆదుకొనేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరమే చొరవ చూపాలని సీపీఎం నేతలు రాఘవులు, మధు డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో భాగంగా గురువారం అనంత నగర పాలక కార్యాలయం ఎదుట బహిరంగ సభ నిర్వహించి.. పాలకుల వైఫల్యాలను ఎండగట్టారు. - 3లో

పిల్లలందరూ బడిలో ఉండాల్సిందే

కలెక్టర్ వీరపాండియన్



మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీరపాండియన్ ఆదేశించారు. ఈనెల 9న 'సాగని.. గణన' అన్న శీర్షికన కథనం 'ఈనాడు'లో ప్రచురితమైంది. దీంతో కలెక్టర్ స్పందించారు. విద్యాశాఖ, సర్వశిక్ష అభియాన్ అధికారులతో గురువారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలను చేర్పించి, విద్యాబుద్ధులను నేర్పించాలన్నారు. వాహన సౌకర్యం లేక దూర ప్రాంతాల నుంచి నడిచి వెళుతున్నారనీ, అలాంటి పాఠశాలలను గుర్తించి, వాహన సౌకర్యం కల్పించాలని సర్వశిక్ష అభియాన్ పీవో సుబ్రహ్మణ్యంను ఆదేశించారు. 2.73 లక్షల మంది విద్యార్థుల్లో ఎంతమందికి యూనిఫారం కుట్టించారు. ఇంకా ఎంత మందికి ఇవ్వాలో నివేదికలు అందజేయాలని ఆదేశించారు. గత ఐదేళ్లుగా పదో తరగతి ఉత్తీర్ణత శాతం నివేదికలను ఇవ్వాలన్నారు. ఇప్పట్నుంచే ప్రణాళికలతో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. ఉపాధ్యాయుల నైపుణ్యాన్ని ఏ, బీ గ్రేడ్‌లుగా విభజించి వారం లోపు జాబితా ఇవ్వాలని కలెక్టరు సూచించారు. పదో తరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులతో ప్రతి నెలా స్వయంగా మాట్లాడతానన్నారు. అదనపు గదుల నిర్మాణాలను తక్షణమే పూర్తి చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థంగా నిర్వహించాలని, అన్ని పాఠశాలలకు ఈ-తరగతులు నిర్వహించాలని కలెక్టరు ఆదేశించారు.

ఈనాడు కథనానికి స్పందన

పెద్దదిక్కు.. బిక్కుబిక్కు!

- 12 గంటలకే విధులకు డుమ్మా
- సర్వజనలో వైద్యుల తీవ్ర నిర్లక్ష్యం
- ఓపీ రోగులకు నిరంతరం కష్టాలే..
- బయోమెట్రిక్ ఉన్నా నిష్ప్రయోజనమే



ఇదిగో.. ఇక్కడ ఓ వృద్ధుడికి నర్సింగ్ విద్యార్థిని రక్తపోటు (బీపీ) చూస్తోంది. అంతే కాదు... రోగుల పేర్లను నమోదు చేసుకుని చిన్నపాటి మందులు కూడా ఆమే రాసిస్తోంది. ఇక్కడ రెండు కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. వైద్యులు మధ్యలోనే విధులకు డుమ్మా కొట్టారు. ఎంతసేపటికీ రాలేదు. విధిలేక రోగులు వెనక్కి వెళ్లారు.



ఈ బయోమెట్రిక్ పరికరాన్ని కేవలం వైద్యుల హాజరు కోసమే ఏర్పాటు చేశారు. భారత వైద్య మండలి (ఎంసీఐ) వెబ్‌సైట్‌కు అనుసంధానంగా నెలకొల్పారు. ఈనెల 9న ఏర్పాటు చేస్తే... 10న ఉదయానికి పని చేయలేదు. ఇక్కడ హాజరు నేరుగా ఎంసీఐ డాష్‌బోర్డులో నమోదు అవుతోంది. అంటే.. ఇరవై నాలుగు గంటలు గడవక ముందే చెడగొట్టారు. వైద్యులా.. మజాకా!.



కిక్కిరిసిన ఎఫ్ఎం ఓపీ

న్యూస్‌టుడే, అనంతపురం (వైద్యం)

ప్రభుత్వ సర్వజన వైద్యశాల... జిల్లాకే తలమానికమైన పెద్దాస్పత్రి ఇది. నిరుపేదలకు ఇదే పెద్దదిక్కు. ఇలాంటి కీలకమైన ఆస్పత్రిలో బయట రోగుల వైద్యం (ఓపీ) అందని ద్రాక్షగా మారింది. ప్రత్యేక వైద్యులు పట్టుమని గంట కూడా ఓపీలో కూర్చోవడం లేదు. ఎప్పుడొస్తారో... మిగతా 7లో



ఈ స్ట్రెచర్‌పై ఉన్న వ్యక్తి పేరు బసప్ప. స్వగ్రామం కూడేరు మండలం మరుట్ల. వైద్య చికిత్స నిమిత్తం ఆర్థో వార్డులో చేరారు. ఎక్స్‌రే కోసమని ఆ వార్డు బాయ్ స్ట్రెచర్‌పై తీసుకెళ్లి ఓపీ విభాగంలో వదిలేశారు. ఇప్పుడే వస్తానంటూ వెళ్లిన వ్యక్తి గంట అయినా రాలేదు. ఆ బాయ్ కోసం నిరీక్షిస్తూ ఉండిపోయారు.

కలల గూటికి నిధుల గ్రహణం!

- కలిసిరాని ఉపాధి అనుసంధానం
- పురోగతి లేని గృహ నిర్మాణాలు
- శాఖల సమన్వయ లేమితో శాపం



ఒక్క బిల్లు రాలేదు

అష్టకష్టాలు పడి గోడల వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేశా. ఒక్క బిల్లు కూడా రాలేదు. సిమెంటు, బిల్లుల కోసం ఎదురు చూస్తున్నా. బిల్లు ఇస్తే నిర్మాణం చేపడతా. ఇప్పటి వరకు రూ. 60 వేల వరకు ఖర్చు చేశాను.

- ఈశ్వరమ్మ, నిడిమామిడి

"ఇల్లు కట్టి చూడు.. బిల్లు పొంది చూడు.. అనే చందంగా ఉంది జిల్లాలో ఎన్టీఆర్ గ్రామీణ ఇళ్ల నిర్మాణ పథకం లబ్ధిదారుల పరిస్థితి. డ్వామా, గృహ నిర్మాణ శాఖల సమన్వయ లోపం వారి పాలిట శాపంగా మారింది. ఈపథకం కింద ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న పేదలకు గృహ నిర్మాణ శాఖ నుంచి నిధులు సకాలంలో వస్తున్నాయి. కానీ.. డ్వామా నుంచి నిధుల జమ ఊసే లేదు. వివిధ దశల్లో బిల్లులు అందితే నిర్మాణాలు వేగిరం చేసుకుందామని భావించిన లబ్ధిదారులు దిక్కుతోచక తల్లడిల్లుతున్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ దృష్టి సారిస్తేనే నిరుపేద గోడు కొలిక్కి వచ్చేది."



గోడల దశలో ఇల్లు...

పరిశీలన

న్యూస్‌టుడే, పుట్టపర్తి గ్రామీణం

2016-17కు సంబంధించి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద 16,500 ఇళ్లు మంజూరు చేశారు. యూనిట్ విలువ రూ. 1.50 లక్షలుగా నిర్ణయించారు. ఇందులో గృహ నిర్మాణ సంస్థ రూ. 95 వేలు, ఉపాధి మిగతా 7లో

రూ.14 వేలే ఇచ్చారు

ప్రభుత్వం పక్కా ఇల్లు మంజూరు చేస్తే సంబరపడిపోయా. ఆశతో పని ప్రారంభిస్తే కష్టాలు ఎదురవుతున్నాయి. సగం గోడలు వరకు కట్టుకున్నా. ఇప్పటి వరకు రూ. 14 వేలు, 20 బస్తాల సిమెంట్ మాత్రమే ఇచ్చారు. రెండు నెలలుగా బిల్లు కోసం ఎదురు చూస్తున్నా.

- గంగరత్నమ్మ, నిడిమామిడి



- ఇళ్ల కేటాయింపులు **17,400**
- మంజూరు **16,500**
- శ్లాబ్ దశలో **4,259**
- మిగిలినవి **12,241**
- చెల్లింపులు **రూ.49.65 కోట్లు**

(హౌసింగ్ పరంగా రూ.95 వేల చెల్లింపు)

కష్టాలు భరించలేక.. కడతేర్చి

● చిక్కేపల్లిలో భర్తను చంపిన భార్య ● భర్త వేధింపులే కారణమంటున్న కుటుంబ సభ్యులు


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై శ్రీనివాసులు, పక్కనే ఆదిలక్ష్మి

చిక్కేపల్లి(యాడికి), న్యూస్‌టుడే: ఆస్తిలేని భర్తతో ఆనందాలు పంచుకోవచ్చు. వికలాంగుడైన భర్తతో ఆత్మీయంగా జీవించవచ్చు. చదువులేకున్నా సంస్కారముంటే చాలనుకోవచ్చు. కానీ కళ్లలో కన్నీరే ఇంకిపోయేలా కష్టాలు పెట్టే భర్తతో కలిసి జీవించడంపై విరక్తి చెందిన ఓ వివాహిత తన పసుపు కుంకుమను తానే తుడిచేసుకున్న ఘటన యాడికి మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. చిక్కేపల్లికి చెందిన కుమ్మెత లక్ష్మీదేవి కుమార్తె ఆదిలక్ష్మిని ఇదే మండలంలోని తిప్పారెడ్డిపల్లికి చెందిన వెంకట నారాయణ కొడుకు మునిస్వామికి ఇచ్చి 18 ఏళ్ల కిందట వివాహం చేశారు. వీరికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఒక కుమార్తె కూడా ఉంది. బాధ్యతలు మరచి, మద్యానికి బానిసై భార్య, కుమార్తెను మునిస్వామి తీవ్రంగా వేధించేవాడు. పెద్దలు, తల్లిదండ్రులు, పోలీసులు ఎవరు చెప్పినా మునిస్వామి ప్రవర్తనలో మార్పురాలేదు. చివరికి భార్య అదిలక్ష్మి కూడా మనోవేదనతో అనారోగ్యానికి గురై నెల కిందట పుట్టినిల్లైన చిక్కేపల్లికి చేరుకుంది. అక్కడికి వచ్చి కూడా ఆదిలక్ష్మిని మునిస్వామి వేధించేవాడు. 8 ఏళ్ల కిందట భూమి విక్రయించగా వచ్చిన రూ. 2.75 లక్షలను కుమార్తె జయంతి పేరు మీద డిపాజిట్ చేశారు. అది ప్రస్తుతం దాదాపు రూ. ఐదు లక్షలు అయింది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి మద్యం తాగివచ్చి కూతురు పేరున ఉన్న సొమ్ము కావాలంటూ భార్య ఆదిలక్ష్మితో పేచీ పెట్టుకున్నాడు. ఇరువరి మధ్య వాదన పెరిగింది. ఆదిలక్ష్మి తల్లి లక్ష్మీదేవి, కూతురు జయంతి పక్కనే ఉన్న మరో గుడిసెలో నిద్రించగా భార్యాభర్తలిద్దరూ తమ ఇంట్లో నిద్రించారు. బుధవారం రాత్రి 12 గంటల సమయంలో మునిస్వామి నిద్రలోకి జారుకోగానే మనసు కఠినం చేసుకొని ఇంట్లో ఉన్న లావుపాటి కర్రతో మునిస్వామి మొహం ఛిద్రమయ్యేలా కొట్టింది. అరుపులు విని పక్కనే ఉన్న అవ్వ, మనవరాలు వచ్చి తలుపులు తీయమని గట్టిగా అరవడంతో ఆదిలక్ష్మి వచ్చి తలుపులు తీయగా.. విగతజీవిగా మారిన మునిస్వామి వారికి కనిపించాడు. ఆమెను ఎంత చిత్రవధ చేస్తే ఇంత పని చేసుంటుందని స్థానికులు చర్చించుకున్నారు. సమాచారం అందుకున్న సీఐ నరేంద్రరెడ్డి, ఎస్సై శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిందితురాలు ఆదిలక్ష్మిని సంఘటన జరిగిన తీరుపై విచారించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉసురు తీసిన రుణాలు


రైల్వేపట్టాల పక్కన నారాయణస్వామి మృతదేహం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం మండలం వసంతపురం గ్రామానికి చెందిన రైతు నారాయణస్వామి(59) అప్పులబాధతో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. రైల్వేపోలీసులు, మృతుని కుటుంబసభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం చిగిచెర్ల సమీపంలోని రైల్వేట్రాక్ పక్కన పడి ఉన్న నారాయణస్వామి మృతదేహాన్ని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు, ధర్మవరం రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వేపోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. నారాయణస్వామి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య లక్ష్మీదేవి, కుమారులు సురేష్, నరేష్, కుమార్తె అరుణ ఉన్నారు. కుమారుడు ధర్మవరంలో ఉండటంతో కుటుంబసభ్యులు బుధవారం వసంతపురం నుంచి ధర్మవరం వచ్చారు. ఇంటి వద్ద ఉన్న నారాయణస్వామి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామంలో నారాయణస్వామికి ఎనిమిది ఎకరాల మెట్టపొలం ఉంది. కొన్నేళ్లుగా పంటలు పండకపోవడం, పెట్టుబడికి, కుటుంబపోషణకు చేసిన అప్పులు భారం కావడంతో వాటిని ఎలా తీర్చాలని నారాయణస్వామి కలత చెందేవారని గ్రామస్థులు పేర్కొన్నారు. బ్యాంకులో పంట రుణం రూ.85 వేలు ఉందని, బయట అప్పులు రూ.రెండు లక్షల వరకు ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. రైల్వేపోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

మేకను మింగబోయిన కొండచిలువ

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీ కమ్మలవాండ్లపల్లికి సమీపంలోని అటవీ ప్రాంతంలో చినబోజులబండ వద్ద గురువారం మధ్యాహ్నం ఓ కొండచిలువ మేకను మింగుతుండగా కాపరులు గుర్తించి కేకలు వేశారు. సమీప ప్రాంతాల్లో ఉన్నవారు అక్కడికి చేరుకుని మేకను కాపాడే ప్రయత్నంలో కొండచిలువను చంపారు. అప్పటికే మేక మృతి చెందింది. కొండచిలువ పది అడుగులకు పైగా పొడవు ఉంది. వీటిని చూసేందుకు సమీప గ్రామాల ప్రజలు ఆసక్తి కనబరిచారు.


చనిపోయిన కొండచిలువ


చనిపోయిన మేక

నిరక్షరాస్యులకు న్యాయం చేరువ కావాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: నిరక్షరాస్యులకు సైతం న్యాయసేవలు అందాలని ఎస్కేయూ రెక్టార్ లజపతిరాయ్ పేర్కొన్నారు. గురువారం అనంతపురంలోని విజయనగర న్యాయకళాశాలలో విద్యార్థులకు మూట్ కోర్టుపై నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజం అభివృద్ధిలో న్యాయశాస్త్ర విద్యార్థులు కీలక భూమిక వహించాలన్నారు. జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యాక్రమాలు నిర్వహించడం వల్ల వృత్తిలో తడబాటు లేకుండా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఇష్టాగోష్ఠి ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు రామిరెడ్డి, ప్రధానాచార్యులు రాఘవేంద్రచార్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీల్లో కళాకారుల ప్రతిభ


అధికారుల నుంచి ప్రథమ బహుమతి అందుకుటున్న బత్తలపల్లి కళాకారులు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: డివిజన్‌స్థాయి సాంస్కృతిక పోటీల్లో బత్తలపల్లి కళాకారులు ప్రతిభ కనబరిచారు. గురువారం ఆర్డీటీ సాంస్కృతిక ఆర్గనైజర్ ఆంజనేయులు మాట్లాడుతూ గురువారం ధర్మవరంలో జిల్లా యువజన సర్వీసులశాఖ నిర్వహించిన యువజనోత్సవాల్లో భాగంగా డివిజన్ స్థాయి కళాకారుల పోటీలు జరిగాయి. పోటీల్లో రైతులు పడుతున్న కష్టాలను నృత్య రూపంలో బత్తలపల్లి కళాకారులు చేసిన ప్రదర్శన ప్రథమ బహుమతికి ఎంపికైందన్నారు. జానపద పోటీల్లో బత్తలపల్లి కళాకారులు ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. వీరు సెప్టెంబరులో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎస్టీఎల్ తిప్పేస్వామి, రవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

కోప్పలకొండ(గార్లదిన్నె), న్యూస్‌టుడే: మండలంలోని కోప్పలకొండకు చెందిన రామాంజనేయులు(40) అనే వ్యక్తి తాగుడుకు బానిసై, కుటుంబ సమస్యలతో గురువారం పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్సై శేషగిరి తెలిపారు. భార్య ప్రభావతి పుట్టినిల్లు అయిన ఆత్మకూరు మండలం పుదుర్తి గ్రామానికి వెళ్లి.. తిరిగి రాకపోవడంతో మనోవేదనకు గురయ్యాడన్నారు. కుటుంబ సమస్యలు కూడా ఎక్కువ కావటంతో ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పట్టపగలే చోరీ

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని కరిడికొండ గ్రామంలో గురువారం పట్టపగలు ఓ ఇంట్లో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన మారుతి అనేవ్యక్తి తన భార్యతో కలిసి పనికి వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. బీరువాలోని మూడు తులాల బంగారు నగలతోపాటు రూ.25 వేల నగదును ఎత్తుకెళ్లారు. మారుతి సాయంత్రం పని నుంచి ఇంటికి వచ్చిచూడగా చోరీ విషయం తెలిసింది. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భార్యపై హత్యాయత్నం



ఘటనా స్థలంలో బాధితురాలు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామలక్ష్మి

కుందుర్పి (కళ్యాణదుర్గం), న్యూస్‌టుడే: కట్టుకున్న భర్తే భార్యను మట్టుబెట్టాలని చూశాడు. నడిరోడ్డుపై కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. గురువారం ఉదయం కుందుర్పి మండల కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. పురుషోత్తం, రామలక్ష్మి దంపతులు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. గత కొన్నేళ్లుగా దంపతుల మధ్య సఖ్యత లేదు. ఈక్రమంలో గత ఏడాది నుంచి విడివిడిగా ఉంచుకున్నారు. రామలక్ష్మిపై అనుమానం పెంచుకున్న అతను నడిరోడ్డుపై అందరూ చూస్తుండగానే మెడపై కొడవలితో వేటు వేశాడు. దీంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. ఇంతలో చుట్టు పక్కల ఉన్న ప్రజలు అతడిని అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న బంధువులు బాధితురాలిని కళ్యాణదుర్గం ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. కుందుర్పి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

భార్యను చంపిన భర్తకు జీవితఖైదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: భార్యను చంపిన భర్తకు జీవిత ఖైదు శిక్షను విధిస్తూ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి మేరి గ్రేస్‌కుమారి గురువారం తీర్పునిచ్చారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కుందుర్పి మండలం బసాపురం గ్రామానికి చెందిన శ్రీరాములు శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామానికి చెందిన భాగ్యమ్మను వివాహం చేసుకున్నాడు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. శ్రీరాములు కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే భార్యపై శ్రీరాములు అనుమానాన్ని పెంచుకున్నాడు. ఈక్రమంలో 2016 డిసెంబరు 27న రాత్రి భార్యభర్తలు గొడవపడ్డారు. కత్తితో భాగ్యమ్మను పొడిచి చంపాడు. కుందుర్పి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు నివేదికను కోర్టుకు అందజేశారు. కోర్టు ఇరువర్గాల వాదనలను పరిశీలించింది. 15 మంది సాక్షులను విచారించారు. నిందితుడిపై నేరారోపణ రుజువు కావడంతో కోర్టు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పును వెలువరించింది.

చోదకుడికి రిమాండు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంత ట్రాఫిక్ పోలీసులు ఓ చోదకుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బళ్లారి చౌరస్తాలో నివాసం ఉంటున్న వృద్ధుడు శ్రీరాములు జులై 10న బళ్లారి కూడలి నుంచి తపోవనం వెళ్లే దారిలో రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొంది. ద్విచక్ర వాహనాన్ని నడిపిన నరసనాయకునికుంటకు చెందిన సుబ్బరాయుడు వృద్ధుడిని పరిశీలించకుండా వెళ్లిపోయాడు. అనంతరం స్థానికులు క్షతగాత్రుడిని చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందాడు. ఈ కేసులో నిందితుడు సుబ్బరాయుడిని పోలీసు అరెస్టు చేశారు. నిందితుడికి డ్రైవింగ్ లైసెన్సు లేకపోవడంతో సెక్షన్ 304(ఏ) కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. అదనపు జ్యుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ కోర్టు నిందితుడికి 15 రోజులు రిమాండు విధించింది.

చికెన్ ధరలు

బ్రాయిలర్ -	కేజీ
కోడిమాంసం -	రూ. 140
కోడిమాంసం(స్కిన్‌లెస్) -	రూ.170
బోన్‌లెస్ -	రూ.300
హోల్‌సేల్ లైవ్ -	రూ 72
నాటుకోడి (లైవ్) -	రూ.330
నాటుకోడి మాంసం -	రూ.350

మటన్ ధరలు

పొట్టేలు మాంసం- కేజీ రూ.440
గొర్రె మాంసం- కేజీ రూ.380

చేపలు ధరలు

సాధారణ చేపలు రూ.120
కట్ల రూహు చేపలు రూ.130
బాంగ్డా చేపలు- రూ.200
బోన్‌లెస్ చేపలు- రూ.220
చిన్న టైగర్ రొయ్యలు- రూ.240
పీతలు - రూ.170

కోడిగుడ్లు

డజను గుడ్లు(12) - రూ.52
హోల్‌సేల్(100) - రూ.400

మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు

హిందూపురం, (న్యూస్‌టుడే):

రకము:	బైవోల్టిన్	క్రాస్‌బీడింగ్ (సిబి)
కనిష్ఠధర:	320.00	220.00
గరిష్ఠ ధర:	475.00	370.00
సగటు ధర:	388.00	302.00

తెరపై ఈనాడు

అనంతపురం

- గంగ... లై
- గౌరి.... ఫిదా
- గాయత్రి.. నేనే రాజు నేనే మంత్రి
- గౌతమి... గౌతమ్‌నంద
- త్రివేణి... జయ జానకి నాయక
- తరంగిణి... నక్షత్రం
- తేజస్విని... నిన్నుకోరి
- శాంతి... నేనే రాజు నేనే మంత్రి
- సుధ.. లై
- స్వప్న... సక్కర్ పంచ్
- ఎస్వీ సినిమ్యాక్స్.. జయ జానకి నాయక
- నీలిమ... బాహుబలి 2

అత్యవసరమైనా ఆర్తనాదాలే!

● పురం రక్తనిధి కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యం ● రోగులకు తప్పని అవస్థలు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం ప్రభుత్వాసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో సిబ్బంది పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. రక్తం అత్యవసరమై వస్తే చుక్కలు చూపుతున్నారు. మరొకరి రక్తం ఇస్తేనే కావాల్సిన గ్రూపు బయటికి అందజేస్తున్నారు. అందుబాటులో ఉన్నా ఇదే పరిస్థితి. హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో ఆరేళ్ల కిందట రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఆస్పత్రిలోనే ఆరు గదులు కేటాయించారు. హిందూపురం, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రక్తదాన శిబిరాల ద్వారా రక్తం సేకరిస్తుంటారు. సేకరించిన రక్తాన్ని ఈ కేంద్రంలో నిల్వచేసి అత్యవసర సమయంలో రోగులకు అవసరమైన గ్రూపు అందించాల్సి ఉంది. గత కొన్నేళ్లుగా ఇక్కడ సిబ్బంది మారకపోవడం, సేకరించిన రక్తాన్ని అత్యవసర సమయంలో అవసరమైనవారికి ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. రక్తనిధి కేంద్రంలో 24 గంటలూ అందుబాటులో ఉండాల్సిన సిబ్బంది రాత్రయిందంటే ఇళ్లకే పరిమితమవుతున్నారు.

● ఇటీవల హిందూపురం ఆస్పత్రిలో పరిగి మండలం పుట్టగూర్లపల్లికి చెందిన లక్ష్మీదేవమ్మ పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. మరుసటి రోజు తీవ్ర అనారోగ్యానికి గురైంది. తక్షణం రక్తం కావాల్సి వచ్చింది. ఆమె భర్త రక్తనిధి కేంద్రానికి వెళ్లారు.



ఆస్పత్రిలోని రక్తనిధి కేంద్రం

అవసరమైన గ్రూపు అందుబాటులో ఉన్నా ఇతరుల రక్తం ఇవ్వాల్సిందేనని సిబ్బంది తెలిపారు. కొద్దిసేపటికే ఆమె మృతి చెందింది.

● కొట్నూరుకు చెందిన లలిత ఎనిమిది నెలల గర్భిణి. రక్తహీనతతో బాధపడుతుండటంతో రక్తం అవసరమని వైద్యులు తెలిపారు. రక్తనిధి కేంద్రానికి వెళితే ఎవరైనా దాత రక్తం ఇవ్వాలని చెప్పారు. అదే గ్రామానికి చెందిన మరోవ్యక్తి ఇస్తేగాని ఆమెకు అవసరమైన గ్రూపు రక్తం బయటకు రాలేదు.

● ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కర్ణాటకకు చెందిన ఓ మహిళకు రక్తం అవసరమైంది. మరొకరు ఇవ్వాల్సిందేనని సిబ్బంది తేల్చారు. ఎన్ఎస్‌యూఐ నాయకుడు ఇవ్వటంతో సమస్య పరిష్కారమైంది.

కన్సల్టెన్సీకి అప్పగింత..

రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రాన్ని ఈ ఏడాది మేనెల ఒకటోతేదీ నుంచి హర్మోని కన్సల్టెన్సీకి అప్పగించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షిస్తుంటారు. మూడు నెలలు కిందట కన్సల్టెన్సీకి అప్పగించగా అప్పటి నుంచి అక్కడ పనిచేసే సిబ్బందికి వేతనాలు రాలేదు. ఆస్పత్రిలోని రక్తనిధి కేంద్రంలో ప్రస్తుతం ఎ పాజిటివ్, బి పాజిటివ్, ఓ పాజిటివ్ గ్రూపులు 49 యూనిట్లు అందుబాటులో ఉన్నాయి.

ఆస్పత్రి రోగులకు ఉచితం

ప్రభుత్వ ఆస్పత్రిలో అవసరమైన వారు ఏ సమయంలోనైనా ఉచితంగా రక్తం పొందే వీలుంది. ప్రైవేటు క్లినిక్‌లు, నర్సింగ్‌హోమ్‌లు రూ.1050 చెల్లించాలి. మరొకరి రక్తం ఇవ్వాలన్న నిబంధన లేదు. ఇకపై తప్పిదాలు జరగకుండా చర్యలు చేపడతాం.

- డాక్టర్ కేశవులు, ఆస్పత్రి సూపరింటెండెంట్, హిందూపురం



మాట్లాడుతున్న కలెక్టర్ వీర పాండియన్

కరవొచ్చింది.. రైతులను ఆదుకోండి

❖ మండలాల్లో విద్యారుణ మేళాలు ❖ బ్యాంకర్లకు నిర్దేశించిన కలెక్టర్

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: 'తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సాగు దయనీయంగా ఉంది. రైతులు, నిరుద్యోగ యువతను ఆదుకోవడానికి బ్యాంకులు ముందుకు రావాలి. ఉన్నత చదువులు ఆగిపోకుండా చూడాలని, మండల స్థాయిలో విద్యా రుణ మేళాలను జరపాలని' కలెక్టర్ వీర పాండియన్ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలకు రుణాలు ఇవ్వకపోతే డిపాజిట్లన్నీ వెనక్కి తీసుకుంటాం. తక్షణమే కొటంక్ మహేంద్ర బ్యాంకుల్లో ఉండే ప్రభుత్వ డిపాజిట్లను వెనక్కి తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గురువారం డ్వామా సభా మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల త్రైమాసిక సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ శాఖల లబ్ధిదారులకు ఇచ్చిన రుణాలన్నీ ఈనెలాఖరు నాటికి గ్రౌండింగ్ కావాల్సిందే అన్నారు. అన్ని పంచాయతీల్లోనూ బ్యాంకర్ కరస్పాండెంట్(బీసీ)లను నియమించాలన్నారు. జులైలో రూ.1.6 కోట్లను బజాజ్ బీమా సంస్థ విడుదల చేసినా.. రైతుల ఖాతాల్లోకి మళ్లించకుండా ఎస్‌బీఐ, కెనరా బ్యాంకులు తమ వద్దే ఉంచుకోవడంపై ఆగ్రహించారు. విద్యారుణాలను ఇవ్వడానికి మండల స్థాయిలో మేళాలను నిర్వహించాలన్నారు. ఎక్కడైన రుణాలు ఇవ్వకపోతే నేరుగా కమాండ్ కంట్రోల్ రూంకు ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తెలియజేశారు. గతేడాది 5లక్షల హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. ఈసారి 2.7లక్షల హెక్టార్లలోనే పంటలు సాగు చేశారు. దీనికి వర్షాభావ పరిస్థితులే కారణమన్నారు. ఉపాధి కూలీల ఖాతాలు, ఆధార్‌తో అనుసంధానం చేసే ప్రక్రియ రెండు మాసాలుగా అలాగే ఉందన్నారు.

కౌలు రైతులు 6066 మంది అర్హత కార్డులు తీసుకున్నారు. వీరిలో కేవలం 69 మందికే రుణాలు ఇవ్వడం దారుణమని, బ్యాంకుల నిర్లక్ష్యానికి ఇదో ఉదాహరణ అని కలెక్టరు తెలిపారు. జేసీ రమామణి మాట్లాడుతూ పీఎంఏవై పథకాల యూనిట్లను ఇతర బ్యాంకుల మాదిరే ఐఓబీ, బీఓబీలకు కూడా కేటాయించేలా ఎస్ఎల్‌బీసీకి తీర్మానాన్ని పంపాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందనున్న ఎల్‌డీఎం జయశంకర్‌ను సన్మానించారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, డీజీఎం కుమారయ్య, ఆర్‌బీఐ మేనేజర్ అనిల్‌కుమార్, నాబార్డు ఏజీఎం రవీంద్ర, ఎస్‌బీఐ ఆర్ఎంలు శివకుమార్, మనోజ్ కుమార్, ఏపీజీబీ ఆర్ఓలు జయసింహారెడ్డి, రంగన్న, ఆంధ్రబ్యాంకు ఏజీఎం తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత లేదా?

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాలలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీపై లేదా.. ఏదో సాకులు చూపి వసతి గృహాలను ప్రారంభించకపోతే ఎలాగని డీఈఓ లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా సైన్సు సెంటర్‌లో ఆదర్శ పాఠశాలల ప్రధానాచార్యులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 19 వసతి గృహాలు పూర్తికాగా.. ఇప్పటిదాకా ఎంత మంది విద్యార్థులకు వసతి కల్పిస్తున్నారని డీఈఓ ప్రశ్నించారు. నల్లచెరువు ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని ప్రారంభించినట్లు సంబంధిత ప్రధానాచార్యులు చెప్పారు. మిగతా వాళ్లు ఎందుకు ప్రారంభించలేదని డీఈఓ మండిపడ్డారు. వసతి గృహాలకు బియ్యం రాలేదని, వంట చేసే వారు రాలేరని పలువురు సమస్యలు చెప్పుకొచ్చారు. దీంతో ఏం తమాషా చేస్తున్నారా చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించుకోలేరా.. ఉండాలనుకుంటున్నారా లేదా అంటూ డీఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 16న వసతి గృహాలను ప్రారంభిస్తామని అందరూ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఎస్ఏ పరిపాలనా అధికారి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ లక్ష్మీనారాయణ

అన్నదాతలను ఆదుకోవాలి

● గిట్టుబాటు ధర కల్పించాల్సిందే ● ప్రత్యేక ప్యాకేజీతోనే న్యాయం ● సీపీఎం నాయకులు బీవీ రాఘవులు, మధు



సభకు హాజరైన జనం

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్రకార్యదర్శి మధు తెలిపారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో భాగంగా గురువారం అనంతపురంలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగసభలో వారు పాల్గొని మాట్లాడారు. సీమ ప్రాంతాల్లో వరుస కరవులు నెలకొన్నాయని, ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెదేపా ప్రభుత్వం ఇసుక, మద్యం దందాలను నిర్వహిస్తోందని విమర్శించారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించారని, ఇప్పటివరకు ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. జిల్లాలో తీవ్ర కరవు పరిస్థితులు నెలకొనడంతో ప్రజలు, రైతులు పెద్దఎత్తున వలస వెళుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వలసల నిరోధానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల ఏర్పాటు పేరుతో పెద్దఎత్తున రాయితీలు కల్పిస్తూ ప్రైవేట్ సంస్థలకు భూములను అప్పగిస్తున్నారని ఆరోపించారు. గతంలో లేపాక్షి నాలెడ్జ్‌కు భూములు కేటాయించారని, అక్కడ పరిశ్రమ స్థాపించలేదని, ఆ భూములను ఎందుకు స్వాధీనం చేసుకోలేదని వారు ప్రశ్నించారు. వెంటనే సంబంధిత రైతులకు భూములను పంచాలని లేకపోతే, తామే దున్నుతామని హెచ్చరించారు. కియా పరిశ్రమ వచ్చిందని అధికార పార్టీ నేతలు గొప్పలు చెబుతున్నారని, ఎంతమందికి ఉద్యోగాలు ఇస్తారో చెప్పాలన్నారు. పరిశ్రమకు ఏఏ రాయితీలు ఇచ్చారు.. ప్రభుత్వానికి ఎంత లబ్ధిచేకూర్చారో ప్రజలకు చెప్పాలన్నారు. జీఎస్టీ అమలుతో వస్త్ర, చేనేత తదితర రంగాలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడిందన్నారు. జిల్లాలోని రావతార్ పరిశ్రమ అడ్డగోలుగా కార్మికులను తీసివేస్తే, వారిని తిరిగి చేర్చుకోవాలని కలెక్టర్, ఎస్పీ చెప్పినా యాజమాన్యం పట్టించుకోవడం లేదని వివరించారు. ప్రజా, కార్మిక, కర్షక సమస్యలపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కరవు, సాగు, తాగునీటి కష్టాలు వంటి అనేక సమస్యలు ఉంటే.. వీటిని వదిలేసి అధికార పార్టీ నాయకులు నంద్యాల ఎన్నికల గెలుపు కోసం పనిచేస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు ఆర్ట్స్ కళాశాల నుంచి నగరపాలిక కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేశారు. ఈ సభలో సీపీఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాస్‌రావు, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, బాబురావు, సుబ్బారావు, గఫూర్, నరసింగరావు, ప్రభాకర్‌రెడ్డి, ఐద్వా రాష్ట్రప్రధాన కార్యదర్శి రమాదేవి, రాష్ట్రకమిటీ సభ్యులు ఓబులు, ఇంతియాజ్, జిల్లాకార్యదర్శి రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలో ప్రదర్శన

హిందూపురం

రాత్రిపూట పొలం కొలతలపై ఫిర్యాదు

చిలమత్తూరు, న్యూస్‌టుడే: రాత్రిపూట పొలాన్ని సర్వేచేయటంపై చిలమత్తూరు పంచాయతీ లాలేపల్లి రైతు నంజిరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ తనకు 8.58 ఎకరాలున్నాయని కొన్ని సర్వే నెంబర్లు తన పట్టాదారు పాసుపుస్తకంలో నమోదు కాలేదన్నారు. రెవెన్యూ అధికారులు మరొకరికి సబ్‌-డివిజన్ చేయించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయమై తహసీల్దార్‌కు వినతిపత్రం అందించనున్నారు.

ముగిసిన ఆరాధనోత్సవాలు

సంతేబిదనూరు(హిందూపురం గ్రామీణం),న్యూస్‌టుడే: మండల పరిధిలోని సంతేబిదనూరు, కర్ణాటక సరిహద్దు చింతలపల్లి, పట్టణంలోని కోట మంత్రాలయ శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో మూడురోజులుగా నిర్వహిస్తున్న ఆరాధనోత్సవాలు గురువారం ముగిశాయి. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, దీపోత్సవం, అలంకరణ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో మఠం ప్రతినిధులు పాండురంగారావు, రామచంద్రారావు, శ్రీనివాసరావు, భీమసేనరావు, వెంకటేష్, సుబ్బారావు, శ్రీనివాసాచారి, సభ్యులు పాల్గొన్నారు.

రైతు సమస్యకు పరిష్కారం

సంతేబిదనూరు(హిందూపురం గ్రామీణం), న్యూస్‌టుడే: రైతుల సమక్షంలోనే భూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు హిందూపురం ఉప తహసీల్దార్ మైనుద్దీన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని సంతేబిదనూరు పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులే నేరుగా వచ్చి రైతుల సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. 15 వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ రామాంజనేయులు, గ్రామ రెవెన్యూ అధికారులు శ్రీరాములు, అశ్వర్థప్ప, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కేటాయించిన స్థలంలోకి వెళ్లనివ్వండి

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎన్జీవో ఉద్యోగులకు గతంలో ఇళ్ల నిర్మాణానికి పట్టణంలోని 484 సర్వే నెంబర్‌లో కేటాయించిన స్థలంలోకి వెళ్లడానికి రెవెన్యూ అధికారులు సహకరించాలని ఎన్జీవో, రెవెన్యూ విశ్రాంత ఉద్యోగులు కోరారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులను కలిసి సమస్యను వివరించారు. ఈ స్థలంపై ప్రస్తుతం ఎలాంటి కోర్టు కేసులు లేవని, తమకు స్వాధీనం చేసి ఇవ్వాలని కోర్టు, ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని పేర్కొన్నారు. ఓ వ్యక్తి స్థలంలోకి రానివ్వకుండా అడ్డుకొంటున్నారన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు కొండయ్య, ఇక్బాల్, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

యువమోర్చా ఆధ్వర్యంలో సీమంతాలు

బాలాజీనగర్(హిందూపురం అర్బన్),న్యూస్‌టుడే: భాజపా యువమోర్చా ఆధ్వర్యంలో గురువారం 18, 19, 20 వార్డుల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి గీతాంజలి, మహిళా మోర్చా పట్టణాధ్యక్షురాలు భాగ్యలక్ష్మీగౌడ్, మాజీ కౌన్సిలర్ నాగేంద్రమ్మ, సుగుణమ్మ తదితరులు మాట్లాడుతూ పదేళ్లలోపు వయసున్న బాలికల కోసం కేంద్రప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన ప్రారంభించిందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పలు అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు.

తాగునీటి సమస్య తీర్చండి

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీ పేర్కొన్నారు. అధికారులతో కలిసి ఆమె గురువారం ఫోన్‌ఇన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి 22 ఫిర్యాదులు అందాయి. ఎక్కువ భాగం తాగునీటి సమస్య, పారిశుద్ధ్యంపైనే వచ్చాయి. పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని ఛైర్‌పర్సన్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈలు సురేష్, రాంప్రసాద్, టీపీఆర్వో సుబ్బరాయుడు, ఏఈ నీరజ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, రెవెన్యూ అధికారి వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

పాతచామలపల్లి(చిలమత్తూరు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిలమత్తూరు పంచాయతీ పాతచామలపల్లిలో 10 మంది జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ జమాల్‌బాషా తెలిపారు. గ్రామస్థులు సమాచారం మేరకు ఎస్ఐ, సిబ్బంది వెళ్లి జూదరులను అదుపులోకి తీసుకుని రూ.8120 స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

యాప్‌తో నేరాల నియంత్రణ

హిందూపురం, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణకు రాష్ట్ర పోలీస్ విభాగం ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటోంది. ఇందులో భాగంగా ఎవరైనా ఊరెళ్లినప్పుడు ఆ ఇంట్లో దొంగతనం జరక్కుండా అడ్డుకునేందుకు యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇందుకు మనం ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని డీఎస్పీ కరీముల్లా షరీఫ్ తెలిపారు. గురువారం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఎల్‌హెచ్ఎంఎస్(లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. తర్వాత మన చిరునామా, ఇంటి నెంబర్, వీధి తదితర వివరాలు నమోదు చేయాలి. అన్నీ పూర్తయ్యాక ఇంటి మ్యాప్ అందులో నిక్షిప్తమవుతుంది. తర్వాత మనం ఊరెళ్లాలనుకునే రెండు మూడు గంటల ముందు రిక్వెస్ట్ పెడితే పోలీసులు వచ్చి ఇంట్లో సీసీ కెమేరా ఏర్పాటు చేస్తారు. ఇది పూర్తిగా వైఫైతో పనిచేస్తుంది. ఎలాంటి తీగలు అవసరం లేదు. ఎప్పుడు వెళుతున్నారు, తిరిగొచ్చేది ఎప్పుడనే వివరాలు స్పష్టంగా పొందుపరచాలి. కెమేరాను రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ కంట్రోల్ పాయింట్‌కు అనుసంధానం చేస్తారని డీఎస్పీ తెలిపారు. త్వరలోనే ఈ సేవలు హిందూపురంలో అందుబాటులోకి వస్తాయన్నారు. ఇప్పటికే ఈ సేవలు అనంతపురంలో ఉన్నాయన్నారు. సీసీ కెమేరాలు పట్టణంలో ఒకేరోజు ఏడు చోట్ల అమర్చవచ్చని, దాతలు ముందుకొస్తే మరిన్ని కెమేరాలు సమకూరుతాయన్నారు. హిందూపురాన్ని నేరరహితంగా మార్చటమే లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశంలో సీఐలు మధుభూషణ్, ఇదురుబాషా, సిబ్బంది పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ షరీఫ్


వీడ్కోలు సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

కొండూరు(లేపాక్షి), న్యూస్‌టుడే: కొండూరు జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని ప్రధానోపాధ్యాయిని సరళాంబ పేర్కొన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశాన్ని పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు గురువారం నిర్వహించారు. భారతి, పద్మావతి, కులశేఖర్‌రెడ్డి, చంద్రశేఖరయ్య, ఆదర్శ్, శ్రీనివాసులును సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మల్బరీ పంట పరిశీలన

చిలమత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని మల్బరీ పంటను సెరికల్చర్ ఏడీ నాగరంగయ్య పరిశీలించారు. గురువారం మండల పరిధిలోని చిలమత్తూరు, చేనేపల్లి, ఆరుమాకులపల్లి, టేకులోడు, తుమ్మలకుంట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మల్బరీ పంటకు అందే రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాగు మెలకువలు, షెడ్ నిర్మాణాన్ని వివరించారు. కార్యక్రమంలో సెరికల్చర్ అధికారులు వెంకటరమణ, హనుమరెడ్డి, రమణరెడ్డి పాల్గొన్నారు.


పంటను పరిశీలిస్తున్న ఏడీ నాగరంగయ్య

చేనేతకు పునరుజ్జీవం

సేవామందిర్(పరిగి), న్యూస్‌టుడే: మరుగున పడిపోతున్న చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సేవామందిర్ స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తోందని సంస్థ డైరెక్టర్ కె.టి.సరిత తెలిపారు. గురువారం హిందూపురంలో సేవామందిర్ సంస్థ ఆధ్వర్యంలో చేనేత, సిల్క్ ఉత్పత్తుల విక్రయకేంద్రం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కె.టి.సరిత మాట్లాడుతూ సేవామందిర్ ఆధ్వర్యంలో కలంకారి వస్తువులు, బ్యాగులు, రెడీమేడ్ వస్త్రాలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. చేనేత కార్మికులకు ఉపాధితో పాటు, ఆర్థికంగా లబ్ధి చేకూర్చేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో తయారీపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు.

విద్యుత్తు అధికారుల దాడులు

చిలమత్తూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు అక్రమంగా వాడుకోవద్దని హిందూపురం డివిజనల్ ఇంజినీర్ శేషగిరిరావు తెలిపారు. గురువారం స్థానిక విద్యుత్తు కార్యాలయంలో దస్త్రాలు పరిశీలించారు. అనంతరం డీఈ మాట్లాడుతూ విద్యుత్తు అక్రమ వాడకందారులపై దాడులు కొనసాగిస్తున్నామన్నారు. నలుగురు ఏడీఈలు చంద్రశేఖర్, రామకృష్ణ, విజయరాజ్, రవిప్రసాద్, మరో 14మంది ఏఈలు పాల్గొన్నారు. నాలుగు బృందాలుగా విడిపోయి చిలమత్తూరు మండలంలో విద్యుత్తు తనిఖీలు నిర్వహించారు. 18 మంది రైతులపై కేసులు నమోదు చేశామన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు విఫలం

గౌరిబిదనూరు, న్యూస్‌టుడే: గౌరిబిదనూరు తాలూకాలో దళితులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని జిల్లా డీఎస్ఎస్ సంచాలకుడు నంజుండప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు స్థలాలు పంపిణీ చేసి ఇళ్లు నిర్మించాలని, దళితుల కాలనీలను శుభ్రం చేసి, నీటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం డీఎస్ఎస్ పదాధికారులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెకు దిగారు. ఆందోళనలో జిల్లా జేడీఎస్ సంచాలకుడు వెంకటేష్, డీఎస్ఎస్ నేతలు గంగణ్ణ, నరసింహమూర్తి, బాలకృష్ణ, లింగప్ప, గంగాధరయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.


వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్

అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు

సోమఘట్ట(చిలమత్తూరు), న్యూస్‌టుడే: మండలంలో అర్హులందరికీ ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేస్తామని తహసీల్దార్ ఇబ్రహీం తెలిపారు. గురువారం మండల పరిధిలోని సోమఘట్టలో గ్రామ సభ నిర్వహించారు. పలువురి నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధికార సర్వేలో వెల్లడైన వివరాల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ-2 బిలాల్, వీఆర్వో రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

హిందూపురం, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం హిందూపురంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఆధ్వర్యంలో ప్రభుత్వ, కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను మూసి వేయించారు. ఏఐఎస్ఎఫ్ ప్రతినిధి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలమవుతోందన్నారు. వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యార్థులకు మెస్, కాస్మొటిక్స్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. హిందూపురంలో కేంద్రీయ విద్యాలయాన్ని, ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు పురుషోత్తం, ఈశ్వర్, మహేష్, జగన్నాథ్, హేమంత్, జయచంద్ర, ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు బన్నీ, భార్గవ్, కదిరీష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యాసంస్థల మూసివేతతో బయటకు వస్తున్న విద్యార్థులు

హిందూపురం

తపాలా సూపరింటెండెంట్‌గా సాంబశివరావు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: హిందూపురం తపాలా సూపరింటెండెంట్‌గా కేపీ సాంబశివరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆ స్థానంలో ఇప్పటివరకు పనిచేసిన ఇస్మాయిల్ ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు. సాంబశివరావుకు స్థానిక పోస్టుమాస్టర్ మార్కండేయ, తపాలా సిబ్బంది స్వాగతం పలికారు.

దారులు సరే.. కాలువలేవీ?




కనిపించని కాలువలు

వీవర్స్‌కాలనీ(హిందూపురం గ్రామీణం), న్యూస్‌టుడే: కిరికెర పంచాయతీ పరిధి వీవర్స్‌కాలనీలో ఏళ్లుగా కాలువలు లేకపోటంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. పంచాయతీ, ఆర్థిక సంఘాల నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టారు. పక్కన కాలువలు లేకపోవటంతో మురుగు రోడ్డుపైకి చేరి దుర్వాసన వెదజల్లుతోంది. దోమల బెడద అధికమై జనం అనారోగ్యం బారిన పడుతున్నారు. మూడేళ్లుగా ఇంటి, నీటి పన్నులు చెల్లిస్తున్నా కాలనీలో కనీస సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం చేస్తున్నారని మహిళలు వాపోతున్నారు. కాలనీ శివారు ప్రాంతాల్లో విద్యుత్తు వీధిదీపాలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రిళ్లు బయటికొచ్చేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్వహణలోపంతో నీరు సక్రమంగా రావడంలేదని కాలనీవాసులు తెలిపారు. ప్రాథమికోన్నతపాఠశాలకు క్రీడా మైదానం కోసం గతంలో కేటాయించిన స్థలాన్నే మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈవోఆర్‌డీ శివన్న మాట్లాడుతూ అంచెలంచెలుగా కాలువల నిర్మాణం చేపడుతున్నామని, ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నిర్మాణదశలో ఉన్నాయని ఆగస్టు నెలఖరుకు మిగిలిన ప్రాంతాల్లో మొదలుపెడతామన్నారు.

ఆస్పత్రి పాలవుతున్నారు

పారిశుద్ధ్య వ్యవస్థ సక్రమంగా లేకపోవటంతో దోమల బెడద అధికమై విషజ్వరాలు సోకి రోజూ ఇద్దరు ఆస్పత్రికి వెళుతున్నారు. ఫాగింగ్ చేస్తున్నా ఫలితం కనిపించటం లేదు. మురుగు నిల్వతో అపరిశుభ్రత తాండవిస్తోంది. కాలువలు ఏర్పాటుచేయాలి.

- శ్రీనివాసులు, వీవర్స్ కాలనీ



అంగన్వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

ఆట పాటలతో ఆంగ్ల విద్య

బిసలమానేపల్లి(లేపాక్షి), న్యూస్‌టుడే: ఆటపాటలతో కూడిన విద్య అంగన్వాడీ కేంద్రాల్లో లభిస్తుందని ఎంపీపీ హనోక్ అన్నారు. మండలంలోని బిసలమానేపల్లి పంచాయతీ రాజీవ్‌కాలనీలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో నర్సరీతో పాటు ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి మంగళద్రవ్యాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచి మాలక్క, సీడీపీవో నాగమల్లీశ్వరి, సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికలపై ఆసక్తి సమస్యల పరిష్కారంపై లేదు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికపై ఉన్న శ్రద్ధ, ఆసక్తి ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర మంత్రులు చూపలేకపోతున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోటాసత్యం విమర్శించారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు కోటాసత్యం, పార్టీ నాయకులు బాలాజి మనోహర్, ఆదిమూర్తి, శైవలి రాజశేఖర్, నాగరాజు, ఇందాద్, రహమత్, జబి, కృష్ణారెడ్డి, కదిరీష్, మహేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షనేత జగన్ కూడా కేంద్రం ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయటానికి జిల్లానుంచి పార్టీ కార్యకర్తలు వెళుతున్నట్లు పేర్కొన్నారు. హిందూపురంలో నీటి సమస్యను పరిష్కరించటంలో ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా చిరంజీవి, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధ, మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా షేక్‌ఫరీదాలను ఎంపిక చేసినట్లు కోటాసత్యం తెలిపారు. అనంతరం ఏబీవీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విద్యార్థి విభాగం ప్రతినిధులను డీసీసీ అధ్యక్షుడు అభినందించారు.

డిమాండ్ల పరిష్కారం కోరుతూ ధర్నా

బాగేపల్లె, న్యూస్‌టుడే: తాలూకా దళిత సంఘర్ష సమితి పదాధికారులు తమ డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ తాలూకా కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. తొలుత గూళూరు కూడలి నుంచి దళిత సంఘర్షణ సమితి పదాధికారులు కిరణ్‌కుమార్, వెంకటరమణ, జడ్పీ సభ్యుడు లక్ష్మీనరసింహల నేతృత్వంలో డీఎస్ఎస్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి తాలూకా కార్యాలయం వద్ద బైఠాయించారు.

కూరగాయల ధరలు (కిలో/రూ.ల్లో) (నిన్నటివి)

వంకాయ 30, మిరప 70, బీరకాయ 40, గోరుచిక్కుడు 30, బెండకాయ 30, బీన్స్ 40, టమోటా 40, ముల్లంగి 30, కోస్ 20, కాలీఫ్లవర్(ఒకటికి) 20, మునక్కాయలు 60, ఉల్లిపాయలు 40, వెల్లుల్లి 80, ఆలుగడ్డలు 20, బీట్‌రూట్ 40, కాకర 40, క్యారెట్ 60, సొరకాయ 30, క్యాప్సికమ్ 40, పచ్చిబఠాణి 30, ఎండుకొబ్బరి 100, గుమ్మడికాయ 40, దొండకాయ 40, బఠాణి 100, చిక్కుడు 40, పొట్లకాయ 40.

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో/రూ.ల్లో)

బియ్యం(సన్నవి) 48, పెద్దబియ్యం 35, రాగులు 40, ధనియాలు 80-110, కందిపప్పు 60-70, పెసళ్లు 120, పెసరబ్యాళ్లు 130, బియ్యపుపిండి 35, జొన్నలు (తెల్లవి) 22, సజ్జలు 20, సెనగలు 80, బెల్లం 50-60, మంచినూనె(వేరుసెనగ) 102, పామాయిల్ 80, గోధుమపిండి 25, గోధుమరవ్వ 50, సెనగపప్పు 75, ఉద్దిపప్పు 120, చక్కెర 42, మైదాపిండి 15, ఎండుమిర్చి 60, అలసందులు 50, అటుకులు 40.

తల్లిపాలపై అవగాహన పెరిగింది



కేశవులను సన్మానిస్తున్న రోటరీక్లబ్ ప్రతినిధులు

హిందూపురం అర్బన్,న్యూస్‌టుడే: తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులు, బాలింతలు, మహిళలకు అవగాహన కల్పించటంలో బీపీఎన్‌ఐ సభ్యులు, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ కేశవులు కీలకపాత్ర పోషించారని రోటరీక్లబ్ ప్రతినిధులు అన్నారు. గురువారం స్థానిక రోటరీక్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేశవులను సన్మానించి ఆయన సేవలను రోటరీక్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్, ఆదినారాయణ, రామచంద్రారెడ్డి తదితరులు కొనియాడారు. అనంతరం కేశవులు మాట్లాడుతూ గతంలో బిడ్డకు పోతపాలు పట్టించేవారని ఇప్పుడు అవగాహన పెరగటంతో తప్పనిసరిగా తల్లిపాలు ఇస్తున్నారని తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు కుట్టుయంత్రాలు అందించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు రమేష్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ కృష్ణమోహన్, అశ్వర్థరెడ్డి, మోహన్, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షుడు ఎలిజెబిత్ వెంకటరమణ, ఓబుల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర అదనపు డీజీపీ నేడు హిందూపురానికి రాక

శ్రీకంఠపురం(హిందూపురం అర్బన్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో సీబీఐ సయుక్త సంచాలకులుగా పని చేసి, ప్రస్తుతం మహారాష్ట్ర అదనపు డీజీపీగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణ శుక్రవారం హిందూపురానికి రానున్నారు. శ్రీకంఠపురంలో నూతనంగా నిర్మించిన వివేకానంద మిలీనియం పాఠశాల ప్రారంభోత్సవంలో పాల్గొంటున్నట్లు పాఠశాల ఛైర్మన్ బైసాని రామప్రసాద్ తెలిపారు.

గోడలకే పరిమితం

- ☛ బిల్లుల చెల్లింపులో జాప్యం
- ☛ ఆగిన మరుగుదొడ్ల నిర్మాణం



నిలిచిన నిర్మాణం

చౌళూరు(హిందూపురం గ్రామీణం), న్యూస్‌టుడే: సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో మండల పరిధిలోని చౌళూరులో మరుగుదొడ్ల నిర్మాణం మొండిగోడలకే పరిమితమయ్యాయి. స్వచ్ఛభారత్ పథకం కింద గ్రామానికి 358 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. కేవలం 24 మాత్రమే మొదలుపెట్టారు. వాటిలో 8 మాత్రమే పూర్తయ్యాయి. బిల్లుల చెల్లింపులో జాప్యంతో పనులు ఆగిపోయాయని లబ్ధిదారులు పేర్కొన్నారు. అప్పుచేసి నిర్మించుకున్నా బిల్లులు ఇవ్వటంలేదన్నారు. ఇదే విషయమై ఎంపీడీవో కె.శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎస్‌బీఎం కింద జూన్‌లో మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. మంజూరుకాకపోయినా కొందరు నిర్మాణాలు పూర్తి చేశారన్నారు. ఆ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి సిబ్బంది లేరని, తద్వారా బిల్లులు చెల్లింపులో జాప్యం తలెత్తుతోందన్నారు.

అప్పు చేయలేక...



అప్పులు చేసి గోడలవరకు మరుగుదొడ్లు నిర్మించాం. బిల్లులు సకాలంలో ఇస్తే ఇప్పటికే పూర్తయ్యేది. మళ్లీ అప్పులు చేయలేక మధ్యలోనే ఆపేశాం. మూడు నెలలుగా బిల్లుల కోసం ఎదురుచూస్తున్నాం.

- కాంతమ్మ, చౌళూరు

విద్యార్థులకు ఎంఆర్ టీకా

చోళసముద్రం(లేపాక్షి), న్యూస్‌టుడే: మండలంలోని చోళసముద్రం పంచాయతీలోని వివిధ పాఠశాలల్లో గురువారం వైద్యాధికారిణి శ్రీదేవి ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థులకు ఎంఆర్ టీకా వేశారు. వైద్యాధికారిణి మాట్లాడుతూ ఇప్పటికే లేపాక్షి, కొండూరు, శిరివరం, మానేపల్లి, పులమతి పంచాయతీల్లోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. నెలాఖరుకు మండలవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ టీకాలు వేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో గజేంద్రరెడ్డి, సూపర్‌వైజర్లు మల్లప్ప, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

కల్లూరు(లేపాక్షి), న్యూస్‌టుడే: ఏళ్లుగా ఉన్న భూసమస్యలను పరిష్కరించి వెబ్‌ల్యాండ్‌లో పొందుపరిచేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆనంద్ కుమార్ తెలిపారు. మండలంలోని కల్లూరులో గురువారం సర్పంచి నరసింహమూర్తి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాల కోసం 8, పాసుపుస్తకాల మార్పునకు 2, సర్వే నెంబర్ మార్పునకు 6, ఆధార్ అనుసంధానానికి 6 వినతుల అందినట్లు తహసీల్దార్ తెలిపారు. గ్రామసభలో ఆర్‌ఐ మురళి, సర్వేయర్ రాము, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోరుతూ విరాటపర్వం పఠనం

సి.చెర్లోపల్లి(హిందూపురం గ్రామీణం), న్యూస్‌టుడే: వర్షాలు సమృద్ధిగా కురిసి పల్లెసీమలు సస్యశ్యామలంగా ఉండాలని కోరుతూ మండల పరిధిలోని సి.చెర్లోపల్లి శివాలయంలో గురువారం వేదపండితుడు ఫణీంద్రశర్మ విరాటపర్వం పఠించారు. ఉదయం శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విరాటపర్వం పఠనం సాగింది. కార్యక్రమంలో బాలంపల్లి పంచాయతీ మాజీ సర్పంచి చెన్నారెడ్డి, చౌకధాన్యపు డిపో డీలర్ శేఖర్‌రెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు. వర్షాలు కురవాలని వేడుకుంటూ చలివెందలలో ప్రజలు బొడ్రాయికి జలాభిషేకం చేశారు. మీనకుంటపల్లి, రాచపల్లి, బాలంపల్లి, చెర్లోపల్లి, జంగాలపల్లి గ్రామాలకు రామదండు సభ్యులు, భజన మండలి సభ్యులు వెళ్లి భజనకీర్తనలు ఆలపించారు.

సీమ జిల్లాల్లో పచ్చదనం పెంపే లక్ష్యం



మొక్కల పెంపకం, సంరక్షణపై చర్చిస్తున్న అధికారులు

పుట్టపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రాయలసీమ జిల్లాల్లో మొక్కల పెంపకం ద్వారా 2029 నాటికి 50 శాంత పచ్చదనం సాధించడమే లక్ష్యమని అటవీ శాఖ సీసీఎఫ్ జె.ఎస్.ఎన్.మూర్తి పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తిలో ఆయన కరుణ జంతు సొసైటీని సందర్శించి మాట్లాడారు. అడవుల సంరక్షణ, మొక్కల పెంపకానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జిల్లాలో 140 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు వర్షాలు కురిసిన చోట 115 హెక్టార్లలో మొక్కలు నాటామన్నారు. జిల్లా అంతటా 28 నర్సరీల్లో 1.06 లక్షల మొక్కలు పెంచుతున్నామనీ, ప్రస్తుతం నాటేందుకు 40 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మొక్కలు నాటాలనుకునే వారికి ఉచితంగా మొక్కలు సమకూరుస్తామన్నారు. అడవుల్లో చెట్ల నరికివేతను ఉపేక్షించేది లేదనీ చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అడవుల్లో ఉన్న ప్రతి జంతువును వన్య ప్రాణిగానే పరిగణిస్తామని అనధికారికంగా జంతువులను నిర్బంధించడం, వేటాడం వంటివి చేపడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. అభయారణ్యాలు, జాతీయ ఉద్యాన వనాల్లో వేటకు పాల్పడినా.. పదేపదే ఉల్లంఘనలకు దిగినా జైలు, జరిమానా ఉంటాయన్నారు. అడవుల్లో ఉచ్చులు వాడటం, అక్రమంగా జంతువులు వాటి చర్మం, పుర్రెలు రవాణా, ఆధీనంలో ఉంచుకోవడం, అమ్మకం కొనుగోలు వంటివి నిషేధమన్నారు. ఎవరైనా జంతు ప్రేమికులు ఆసక్తి ఉంటే అనుమతి తీసుకుని నిబంధనల ప్రకారం నడుచుకోవాలని లేదంటే అలాంటి కేంద్రాలను మూసివేస్తామన్నారు. జంతువుల పట్ల కరుణా జంతు సంరక్షణ కేంద్రం సేవలు అద్వితీయమని, సేవలు ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని సీసీఎఫ్ అన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో చంద్రశేఖర్, సబ్ డీఎఫ్‌వో శామ్యూల్, కర్ణాటక విశ్రాంత సీసీఎఫ్ రాజశేఖర్, కరుణా జంతు సంరక్షణ కేంద్రం కార్యదర్శి నరేంద్ర పాల్గొన్నారు.

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

BUSINESS OFFER

Jubilee Inst. of Fashion Design Offering: District wise Franchisee. Start u r own Institute. Low Invest. Ph: 8897375861.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, Hyd, ✆ 95738 47145.

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥, ✆ 97059 29911.

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 98854 36759.

PACKERS & MOVERS

శ్రీదుర్గా ప్యాకర్స్ & మూవర్స్. మీరు ఇల్లు మారుతున్నారా? వెంటనే సంప్రదించండి. All Over India. Office 3rd రోడ్, సాయిబాబా గుడి దగ్గర. Ph: 9849126992, 08554-230992.

All India ప్యాకర్స్ & మూవర్స్, మారుతి నగర్, ATP. మీరు ఇల్లు మారుతున్నారా? లోకల్ +All Over India ఎక్కడికైనా మీ ఫర్నీచర్ Shift చేయబడును. ✆ 9100314721.

FINANCIAL SERVICES

WANTED

New Launching-Wanted Investors For Our online Projects. Excellent Returns Directly To Your Account Every Week. Ph :9885627405

REAL ESTATE

FLAT FOR SALE

A.P. నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ. 16,00,000/- మాత్రమే. ✆ 0863 2261313, 94904 51313.

HOUSE FOR SALE

అనంతపురం RTC బస్టాండుకు అతి సమీపంలో 2.5 సెంట్లలో 2 BHK హౌస్, 42 Lakhsకు కట్టించి ఇవ్వబడును. Only One ప్లాటు మాత్రమే కలదు. సంప్ర॥ 9966738330, 9949999621.

ATP కళ్యాణదుర్గం రోడ్డు జొన్నా ఐరన్‌మార్ట్ ఎదురుగా గల కాలనీల మధ్యలో 30', 25' వెడల్పు గల తారు రోడ్లు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌తో అన్ని సౌకర్యాలతో లే అవుట్‌లో 100% వాస్తుతో మోడ్రన్ Elevetionsతో కొత్తగా నిర్వహించబడుతున్న 50 ఇండ్ల (Row Houses) గృహ సముదాయము. 9063552577, 9966146485.

ATP తపోవనం నందు 2.5 సెంట్లలో 2BHK ఇండ్లు, North Face "20x55", 29 లక్షలలో కట్టించి ఇవ్వబడును. 2 ప్లాట్లు కలవు. Cell: 9032580616, 7989096064.

PLOT FOR SALE

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కృష్ణపట్నం పోర్టు ఏరియాలో నేషనల్ హైవేకు అతిసమీపంలో మా స్వంత లేఅవుట్లలో ప్లాట్లు అమ్మబడును. మార్కెటింగ్ చేయువారికి ఆకర్షణీయమైన కమీషన్ ఇవ్వబడును. ✆ 72071 23477, 91006 60046.

అనంతపురం To బెంగళూరు వెళ్ళే N.H ప్రక్కన కమర్షియల్, రెసిడెన్షియల్ DTCP అప్రూవల్ కలిగిన ప్లాట్స్ తక్కువ ధరలో కలవు. cont: 7995060896.

రాజధాని అమరావతికి అతిచేరువలో నిడుముక్కలలోని VL హౌసింగ్ వారి CRDA LP No. 24/2017/Gntలో 177 చ॥గ॥ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. లోన్ సౌకర్యం కలదు. ✆ 83329 22223.

JOBS

రాజధాని అమరావతికి అతి సమీపంలో నిడుముక్కల గ్రామంలో CRDA అప్రూవల్‌తో ప్లాట్లు మీ జిల్లాలోనే ఉండి మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83318 22223.

కపిల్‌చిట్స్ (హైద్రాబాద్) ప్రై లిమిటెడ్ అనంతపూర్ లీగల్‌సెల్‌లో పనిచేయుటకు అకౌంట్ ఆఫీసర్స్, అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. వయస్సు: 30 సం॥లోపు వారు సంప్ర॥ ✆ 8498088675/ 8096699204.

Permanent Job in MNC Branch. Males, 18-30 (Un Married) Qly: Inter/ Degree, Earn 12,000 - 35,000 + Accommodation. ✆ 88854 12806.

అనంతపురం లోకల్ నందు జాబ్ చేయుటకు 10th-PG అర్హత కలిగిన యువతి, యువకులు కావలెను. గమనిక: చదువు లేని వారికి కూడా జాబ్స్ కలవు. Ph: 8885532257, 08554-232979.

Wanted సెక్యూరిటీ ఇన్‌చార్జ్/ఆఫీసర్ (సూపర్‌వైజర్) గార్డ్, రూమ్ బాయ్, బెల్‌బాయ్, ప్లంబర్, వెల్డర్, పెయింటర్, మాసన్, టైమ్ కీపర్, రిగ్గర్స్. ఈ జాబ్‌లలో పనిచేయుటకు కావలెను. ఇంటర్వ్యూ తేదీలు: 9, 11, 13. సంప్ర: ఓవర్సీస్ లింక్ జాబ్ ప్లేస్‌మెంట్ 15/1 & 2 స్వాతి గ్రేట్ బ్రాండ్స్ పైన అంతస్తులో గాంధీ చౌక్, రైల్వే స్టేషన్ రోడ్డు, గుంతకల్లు. అనంతపురం (జిల్లా). సెల్: 7306232005, 7670910157.

ప్రముఖ లి॥ కంపెనీలలో పనిచేయుటకు సూపర్ వైజర్లు, హెల్పర్లు, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీతం: 16 వేలు + OT, రూము+భోజనం ఫ్రీ. స్పందన సర్వీసెస్. 9618961130.

బుక్కరాయ సముద్రం దగ్గరలో ఉన్న అనంత విద్యానికేతన్ స్కూల్ నందు English, Maths, Science Subjects EMలో బోధించుటకు టీచర్స్ కావలెను. 9701278002.

Lady, Office Staff with Internet Knowledge, English & Hindi Language Accountant with Tally Invited to Attend Personal, Interview with Prior Appointment. Ph: 9393710640.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

ATPలో హోమ్ లోన్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఇంటర్వ్యూ: 14-08-17. సోమ అర్కెడ్, రాజ్‌విహార్, కర్నూలు. ✆ 08518- 228858, 94402 76858.

ప్రముఖ EGS గ్రూప్ నందు Job చేయుటకు డిగ్రీ, ITI, డిప్లొమా, నర్సింగ్ చదివిన స్త్రీ/పు అభ్యర్థులు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: 7386665489.

ప్రముఖ జ్యువెలరీలో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. సంప్రదించండి: 7569281888, 9440011394.

DRIVERS

బెంగుళూరులోని ఎయిర్‌పోర్టునందు పనిచేయుటకు టాక్సీ బ్యాడ్జ కమర్షియల్ లైసెన్స్‌గల అనుభవంగల డ్రైవర్లు కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 73489 98216.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బంద్ విజయవంతం



ద్విచక్ర వాహనాల ప్రదర్శన

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం బంద్‌కు పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ముందస్తుగానే ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలలను మూయించారు. ఎస్కేయూ లో తరగతులు బంద్ చేయించి నిరసన వ్యక్తం చేశారు. జేఎన్‌టీయూ కళాశాల, పరిపాలనా భవనంలో బంద్ చేపట్టారు. ఏపీ సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ యాక్ట్ వెంటనే ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. పెంచిన ధరలకు అనుగుణంగా వసతి గృహాల్లో కాస్మొటిక్ ఛార్జీలు, మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. జూనియర్, డిగ్రీ, ఎస్కేయూ, జేఎన్‌టీయూల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేసి బోధనా ప్రమాణాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్‌బాబు, మధు, ఎస్కేయూ ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరుయాదవ్, ఎస్ఎఫ్ఐ ముస్తఫ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై ఫిర్యాదు.. అధికారుల పరిశీలన



మొక్కజొన్న పంట పరిశీలిస్తున్న జేడీ శ్రీరామమూర్తి తదితరులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రేగడికొత్తూరు గ్రామంలో నకిలీ మొక్కజొన్న విత్తనాల కారణంగా మోసపోయామని గ్రామ రైతులు జిల్లా కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. దీంతో మొక్కజొన్న పంటలను పరిశీలించేందుకు జిల్లా వ్యవసాయశాఖ జేడీ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం గురువారం రేగడికొత్తూరు గ్రామానికి వచ్చారు. గ్రామంలో మొక్కజొన్న పైరు సాగుచేసిన రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. మొక్కజొన్న కంకుల నమూనాలు సేకరించారు. శాస్త్రవేత్త సంపత్‌కుమార్ మొక్కజొన్న విత్తనాలు నాణ్యతా లోపాల కారణంగానే పంటల దిగుబడిలో తేడాలు వచ్చినట్లు ఉందన్నారు. విత్తన నమూనాలు పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. శుక్రవారం కూడా రేగడికొత్తూరులో గ్రామంలో మొక్కజొన్న పంటలను పరిశీలిస్తామని జేడీ శ్రీరామమూర్తి తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు విజయమోహన్, ఏవో చిన్నమ్మ గ్రామ రైతులు, నూజివీడు విత్తన కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కుంచె చెదరని ఏకాగ్రత



చిత్రలేఖనం పోటీలో విద్యార్థులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని సైన్సు సెంటర్‌లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ విజేతలకు పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలను ప్రకటించారు. వ్యాసరచనలో అనంతపురం సీవీఆర్ పాఠశాలకు చెందిన వాసుదేవ, చిత్రలేఖనంలో లేపాక్షికి చెందిన వంశీగోవర్దన్, వక్తృత్వంలో లేపాక్షికి చెందిన యశ్వంత్ ప్రథమ స్థానంలో నిలిచారు. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. పోటీలను డీఈఓ లక్ష్మీనారాయణ, సీఎంఓ ఆనంద్‌బాబు, జిల్లా సైన్సు సెంటర్ క్యూరేటర్ వెంకటరంగయ్య పరిశీలించారు.

కలల గూటికి నిధుల గ్రహణం!

(మొదటి పేజీ తరువాయి) హామీ పథకం కింద రూ.55 వేలు మంజూరు చేయాలి. అయితే ఇళ్లు పూర్తి చేసుకున్న వారికి గృహ నిర్మాణశాఖ వాటా సొమ్ము ఖాతాలకు జమవుతుండగా, ఉపాధి హామీ పథకం నుంచి నిధులు ఖాతాలకు జమకాలేదు. లబ్ధిదారులకు ఉపాధి పథకం కింద 90 రోజుల పనిదినాలను హాజరుపట్టికలో (మస్టర్) నమోదు చేయడం ద్వారా ఈ నిధులు విడుదల కావాలి. తొలుత ఉపాధి సిబ్బంది ద్వారా మస్టర్లు వేయాలని నిర్ణయించారు. తర్వాత ఈ బాధ్యతలను గృహ నిర్మాణ సంస్థకు బదలాయించారు. దీంతో ఈ ప్రక్రియ మళ్లీ మొదటికి వచ్చింది. వాస్తవంగా గత ఏడాది ఏప్రిల్‌లో శ్రీకారం చుట్టగా నవంబరు, డిసెంబరులో ఇళ్ల నిర్మాణాలకు ఉపక్రమించారు. పలు చోట్ల ఇళ్లు పూర్తి కావచ్చినా ఉపాధి నిధులు మాత్రం లబ్ధిదారులకు అందలేదు.

డివిజన్‌కి ఒక్కరే ఆపరేటర్...

నియోజకవర్గానికి ఒక్క డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను మాత్రమే గృహ నిర్మాణ సంస్థ నియమించింది. హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ సౌకర్యం కల్పించినా ఇప్పటి వరకు మస్టర్లు వేసే సాంకేతికతను అందుబాటులోకి తేలేదు. ఆరు మండలాల వివరాలను ఆపరేటర్ ఒక్కరే ఉపాధి పథకం నిధుల విడుదలకు సంబంధించి మూడు దశలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం తలకు మించిన భారంగా మారింది. దీంతో ప్రక్రియ నత్త కన్నా మెల్లగా నడుస్తోంది. దీంతో ఉపాధి హామీ పథకం నుంచి ఒక్కో లబ్ధిదారునికి చెల్లించాల్సిన మొత్తం ఎప్పుడు ఖాతాలకు జమ అవుతుందో తెలియని పరిస్థితి.

ఉపాధి కింద నిధుల చెల్లింపు...

90 రోజుల పని దినాలకు సంబంధించి 12,727 ఇళ్లు మంజూరవగా 4,805 పురోగతిలో ఉండగా, 23 మంది మాత్రమే 90 రోజుల కింద రూ.1.84 కోట్లు ఉపాధి బిల్లు అందుకున్నారు. ఇక ఇటుకలకు 2,477 మంజూరు చేస్తే 1,373 పురోగతి దశలో ఉన్నాయి. 385 మంది (రూ.94.39 లక్షలు) ఇటుకలు అందుకున్నారు. మరుగుదొడ్లకు సంబంధించి 4 మంజూరవగా ఒక్కటి కూడా పూర్తి కాలేదు.

ఉపాధి నిధుల కథ ఇదీ...

ప్రభుత్వం ఈ ఇళ్లకు ఉపాధి నిధులతో లింకు పెట్టింది. ఇంటి నిర్మాణం రూ.1.5 లక్షలు కాగా ఇందులో గృహ నిర్మాణ సంస్థ రూ.95 వేలు నేరుగా చెల్లిస్తే, మిగిలిన రూ.55 వేల మొత్తాన్ని ఉపాధి పథకంతో ముడి పెట్టింది. ఇంటి నిర్మాణం పూర్తయ్యేలోగా లబ్ధిదారుకు 90 రోజులు పని కల్పించి... అందుకు రూ.17,460 కూలీ కింద ఖాతాకు జమ చేస్తుంది. ఈ సొమ్మును మూడు దఫాలుగా చెల్లిస్తుంది. 28 రోజులు పునాది దశకు, మరో 36 పనిదినాలు రూఫ్ లెవల్, మిగిలిన 26 రోజులు రూఫ్‌కాస్ట్ దశలో చెల్లిస్తారు. ఇక రూ.25,540 ఇటుకల కింద, మరో రూ.12 వేలు మరుగుదొడ్డి పనులకు చెల్లిస్తారు. ఇక్కడ 90 రోజుల పనిదినాలకు సంబంధించి లబ్ధిదారు ఇల్లు పూర్తయ్యే వరకు ఉపాధి పనికి వెళ్లకూడదు. వెళితే బిల్లు మంజూరు కాదు.

సమస్య ఎక్కడ...

గృహ లబ్ధిదారులకు జాబ్ కార్డు ఉంటేనే ఉపాధి నిధులు వర్తిస్తాయి. వారానికి ఆరు రోజులు మాత్రమే మస్టర్లు నమోదు చేస్తారు. మొన్నటి వరకు ఉపాధి సిబ్బంది నిధులను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసేవారు. ప్రస్తుతం మస్టర్ల ప్రక్రియను గృహ నిర్మాణ సంస్థకు మార్చడంతో ఎప్పుడు ఈ నిధులు ఖాతాలకు జమ అవుతాయో అంతుచిక్కడం లేదు. ఒక్కో లబ్ధిదారుడికి 90 రోజులు మస్టర్లు వేయాలి. నెలకు 24 మస్టర్లు వేసినా ఈ నిధులు లబ్ధిదారుల చేతికి వచ్చేసరికి నాలుగు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. దీనికితోడు ఈ పథకం కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఉపాధి హామీ పథకంలో 40 రోజులు పనికి వెళితే మళ్లీ ఏడాది వరకు వారికి మస్టర్లు వేసే అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు. దీంతో ఇళ్లు మంజూరైన వారు ఉపాధి పథకం కింద కూలీ పనికి వెళ్తే ఇంటి పనులకు విడుదలయ్యే నిధులు ఏడాది తర్వాత ఖాతాలకు జమ అవుతాయి. గృహ నిర్మాణాలకు ఉపాధి హామీ పథకంతో కలపడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి లింకును తప్పిస్తే ఇళ్ల నిర్మాణ వేగం పుంజుకుంటుందని అభిప్రాయపడుతున్నారు..

నత్తనడకన నిర్మాణాలు...

జిల్లాలో చేపట్టిన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు నత్తడకన సాగుతున్నాయి. జిల్లాకు 17,400 ఇళ్లు కేటాయించగా 16,500 ఇళ్లు మంజరయ్యాయి. గత ఏడాది ఏప్రిల్ 14న శ్రీకారం చుట్టగా నవంబరులో కదలిక వచ్చింది. ఈ మార్చికి పూర్తి చేయాలని లక్ష్యాలను నిర్దేశించింది. అయితే పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. 16,500 ఇళ్లకు 12,669 గుర్తింపు కాగా ఇందులో కేవలం 4,259 ఇళ్లు మాత్రమే శ్లాబ్ దశ పూర్తి చేసుకున్నాయి. మిగిలిన 12,241 వివిధ దశల్లో ఉన్నాయి. పునాది దాటనివి 2,092, పునాది పూర్తయినవి 3,739, గోడల దశ 291, ఆర్ఎల్ దశ 2,288 ఉన్నాయి. ఇప్పటి వరకు రూ.49.65 కోట్లు చెల్లించారు.



శ్లాబ్ పూర్తి చేసుకున్న ఇల్లు

సమస్యలు నివేదించాం

బిల్లుల చెల్లింపులో గృహనిర్మాణ సంస్థ పరంగా జాప్యం లేదు. క్షేత్రస్థాయిలో జియోట్యాగింగ్, ఫొటోలు వంటి వాటికి సమయం తీసుకుంటోంది. ఖాతాలు, ఆధార్ అనుసంధాన సమస్యలతో కొన్ని ఇళ్లకు బిల్లులు అందక పోవచ్చు. ఇక ఉపాధి హామీ కింద చెల్లింపులు మొన్నటి వరకు డ్వామా చూసేది. ఇప్పుడు హౌసింగ్‌కు అప్పజెప్పారు. డ్వామా సర్వర్ చాలా విస్తృతమైంది. దీంతో ఇబ్బందులు ఉన్నాయి. దీనికితోడు సబ్ డివిజన్‌కి అంతా ఒక్కరే డీవోస్ ఉండటంతో పని ఒత్తిడి పెరిగింది. ప్రస్తుత నిర్మాణాలతో పాటు 2017-18, 2018-19 కేటాయింపులు, బిల్లులు, ఇతరత్రా చేయాల్సి వస్తోంది. రోజంతా ఉపాధి కింద బిల్లులు పెట్టడానికి ఒక్కో లబ్ధిదారుకి అరగంట సమయం తీసుకుంటోంది. 20-30 మందికి మించి బిల్లులు పెట్టలేక పోతున్నాం. త్వరలో మండలానికి ఒక డీవోఎస్‌ను ప్రభుత్వం నియమించనుంది. క్షేత్రస్థాయి సమస్యలను ఉన్నతాధికారులకు వివరించాం. ఇటుకల వరకు బిల్లు చెల్లిస్తున్నాం. మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి కానందున చెల్లింపులు జరగలేదు.

- చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఈఈ, గృహనిర్మాణశాఖ

ఉపాధి నుంచి మినహాయించాలి



ఇళ్లు కట్టుకునేది అంతా పేదలే. ఇళ్ల బిల్లు ఉపాధి పథకంతో ముడి పెట్టడంతో బిల్లులు రాక అవస్థలు పడుతున్నాం. నాకు సిమెంట్ 60 బస్తాలు, బిల్లు మూడు దశల్లో రూ.68 వేలు చెల్లించారు. ఇల్లు పూర్తి చేసుకున్నా. ఇంకా రూ.60 వేలు ఉపాధి బిల్లు రావాల్సి ఉంది. నేరుగా గృహనిర్మాణ సంస్థ ఇచ్చేలా మార్పులు చేస్తే ఇళ్లు కట్టుకుంటారు. **- మహబూబ్‌బాషా, పెడపల్లి**

డీజీలాకర్‌ను ప్రారంభించండి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులకు ఉపయోగకరం, సురక్షితమైన డీజీ లాకర్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆధార్ నంబరు ద్వారా ప్రారంభించే డీజీ లాకర్‌లో అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు, దస్త్రాలు స్కాన్ చేసి భద్రపరచుకోవచ్చన్నారు. ఆధార్ నంబరు సహాయంతో డీజీ లాకర్‌లో ఉన్న అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాల నకళ్లను చూసుకోవచ్చని కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో రెండో జేసీ సయ్యద్‌ఖాజా, పీవో సుబ్రమణ్యం, డీఈవో లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వార్డెన్లు స్థానికంగా ఉండాలి

కోవూరునగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వ బీసీ సంక్షేమశాఖ పరిధిలోని వసతి గృహాల్లో పనిచేస్తున్న వార్డెన్లు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్రప్రధాన కార్యదర్శి నరేష్ తెలిపారు. గురువారం అనంతపురంలోని బీసీ సంక్షేమశాఖ కార్యాలయంలో డీడీ రమాభార్గవిని ఆ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు మెనూను పక్కాగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

పెద్దదిక్కు.. బిక్కుబిక్కు!

(మొదటి పేజీ తరువాయి) ఎపుడు వెళ్తారో కూడా తెలియని అయోమయం నెలకొంది. ఏ వైద్యుడు ఎక్కడ ఉంటారో కూడా స్పష్టంగా తెలియని దుస్థితి. పేరుకే ఓపీల సంఖ్య పెద్దగా ఉంది. అలా వస్తారు... ఇలా వెళ్తున్నారు. రోగులు మాత్రం గంటల కొద్దీ ఓపీల గదుల ముందు నిరీక్షిస్తూ ఉంటారు. రోగులు బారులు తీరినా పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారు. వైద్యుల హాజరు.. నిర్లక్ష్యాన్ని కట్టడి చేసేందుకు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశ పెట్టినా నిష్ప్రయోజనంగా మారింది. ఏ డాక్టర్ ఎపుడు వస్తున్నారు.. ఎపుడు వెళ్తున్నారో అన్న పక్కా సమాచారం సీసీ కెమెరాల ద్వారానే తెలుసుకోవచ్చు. అధికార యంత్రాంగం మాత్రం ఇదేదీ పట్టించుకోవడం లేదు. వీరి నిర్వాకం మూలంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు తిప్పలు తప్పడం లేదు. హౌస్ సర్జన్ లేదా నర్సింగ్ విద్యార్థుల వైద్య చికిత్సనే దిక్కవుతోంది. ఆయా విభాగాల హెచ్ఓడీలు కూడా సరిగా పట్టించుకోవడం లేదు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా పెద్దాస్పత్రి పరిపాలన అస్తవ్యస్తంగా... గందరగోళంగా మారింది.

11 కీలక విభాగాలు...

ఈ ఆస్పత్రిలో పదకొండు కీలక వైద్య విభాగాలు ఉన్నాయి. కొన్ని ప్రధాన విభాగాలల్లో రెండ్రెండు ఓపీలు ఉంటాయి. మొత్తం ఓపీ, ల్యాబొరేటరీ, ప్రవేశం, వ్యాధి నిర్ధరణ.. ఇలా అన్నీ కలిపితే 30కి పైగా ఉన్నాయి. కీలకంగా చెప్పుకొనే వైద్య విభాగాల్లో... సాధారణ వైద్యం (జనరల్ మెడిసిన్), సాధారణ శస్త్ర చికిత్స (జనరల్ సర్జరీ), స్త్రీవ్యాధుల వైద్యం(గైనిక్), పిల్లల వైద్యం (పీడియాట్రిక్), మానసిక వైద్యం, ఛాతీ వైద్యం, కీళ్లు-ఎముకల వైద్యం (ఆర్థో), దంత వైద్యం, చెవి ముక్కు గొంతు(ఈఎన్‌టీ), చర్మం (డెర్మటాలజీ), నేత్ర వైద్యం.. తదితరాలు. వీటిలో సర్జరీ, మెడిసిన్, గైనిక్, ఆర్థో, పిల్లలు చాలా కీలకం. ఈ విభాగాల్లోనూ వైద్యుల హాజరు తూతూమంత్రమే.

కాఫీబార్‌లో కాలక్షేపం...

రాష్ట్ర ప్రభుత్వం, ఎంసీఐ మార్గదర్శకాల ప్రకారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల దాకా విధులు నిర్వర్తించాలి. ఈ వేళలను ఎన్నడూ పాటించలేదు ఇక్కడ. ఉదయం గంట ఆలస్యంగా వస్తారు. ఈ వేళలను పాటించే వైద్యులు కొందరే. అత్యధిక శాతం వైద్యులు గంట ఆలస్యంగా హడావిడిగా వస్తున్నారు. ఓపీ గదుల్లో కూర్చోరు. కానీ.. మధ్యాహ్నం 12 గంటలకు డుమ్మా కొట్టేస్తున్నారు. పార్కింగ్‌లో ఉన్న వైద్యుల ద్విచక్ర వాహనాలు, కార్లన్నీ ఖాళీ. 12.30 గంటల తర్వాత ఉండే వైద్యులు చేతివేళ్లపై లెక్కించవచ్చు. మెడిసిన్, గైనిక్, చిన్నపిల్లలు, సర్జరీ, ఆర్థో, ఈఎన్‌టీ... వంటి కీలక విభాగాలల్లో వైద్యుల హాజరు చాలా పలుచగా కనిపిస్తోంది. పట్టుమని గంట కూడా కూర్చోరు. ఆలస్యంగా వస్తారు.. ముందే వెళ్లిపోతున్నారు. ఉదయం 11 గంటలకే పెద్ద డాక్టర్లలో చాలా మంది కాఫీబార్‌లో కాలక్షేపం చేస్తుంటారు. హౌస్ సర్జన్లు కూడా కొందరు డుమ్మా కొడుతున్నారు.

కొత్త పరికరం వృథా...

వైద్యుల హాజరును కట్టడి చేయాలనే సంకల్పంతో ఎంసీఐ నిర్దేశించిన బయోమెట్రిక్ పరికరాన్ని ఈనెల 9న ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. సీఎం డాష్‌బోర్డు తరహాలోనే... ఎంసీఐ డాష్‌బోర్డు ఏర్పాటు చేశారు. దేశంలోని అన్ని వైద్య కళాశాలల వైద్యుల హాజరును దీనితో అనుసంధానం చేశారు. దీనిని ఏర్పాటు చేసి ఇరవై నాలుగు గంటలు గడవక ముందే మరమ్మతుకు వచ్చేసింది. సాధారణ బయోమెట్రిక్‌లోనే హాజరు వేసుకుంటున్నారు. ఉదయం 9 గంటలకు వచ్చి... సాయంత్రం 4 గంటల దాకా విధులు నిర్వర్తించాలి. కానీ.... మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఎవ్వరూ ఉండటం లేదు. అయితే.. సాయంత్రం 4 గంటల తర్వాత వచ్చి.. హాజరు వేసుకుని వెళ్తున్నారు. పని వేళల ప్రక్రియ ఇక్కడ అంతా బూటకమే.

కాళ్లనొప్పులతో వచ్చా



కాళ్లు, ఒళ్లు నొప్పులతో ఈ పెద్దాస్పత్రికి వచ్చా. చాలా దూరం నుంచి రావడం కష్టమైంది. తీరా ఇక్కడ చూస్తే వైద్యులు లేరు. గంటన్నర తర్వాత ఓ చిన్న డాక్టర్ వచ్చి చూశారు. రెండు రకాల మాత్రలు రాసి ఇచ్చారు. మందుల వద్ద గంటపాటు నిరీక్షించా. గంటలకొద్దీ నిలబడి నీరసంగా ఉంది.

- రాధ, సూరేపల్లి, పుట్లూరు మండలం

రెండు గంటలుగా నిరీక్షిస్తున్నా



జ్వరం.. దగ్గు.. ఆయాసంతో వచ్చా. ఓపీ చీటీ కోసం గంటపాటు క్యూలో నిలబడ్డాను. ఆ తర్వాత ఇక్కడికి వచ్చినా అంతే పరిస్థితి. నలుగురు డాక్టర్లు ఉండాలంటే.. ఇపుడు ఒక్కరే ఉన్నారు. గంటన్నర అయినా చూడ లేదు. ఒళ్లు కాలిపోతున్నా పట్టించుకోలేదు. ఏం చేస్తామయ్యా!. **- ఫయాజున్నీసా, సాయినగర్, అనంతపురం**

వైద్యులే కాదు... ఇతరులూ అంతే!

ఆస్పత్రిలో వైద్యులు మాత్రమే కాదు... పారామెడికల్ సిబ్బంది కూడా వేళలను పాటించడం లేదు. ఉదయం విధులకు రాగానే... ఓ అరగంట.. గంటకే అలసిపోయామంటూ కాఫీ, టీకి వెళ్తున్నారు. ఆస్పత్రిలో ఉండే కాఫీబార్, ఆస్పత్రి వెనుక భాగంలో ఉండే హోటళ్లన్నీ వైద్య సిబ్బందితో కిటకిటలాడుతూ కనిపిస్తాయి. ల్యాబొరేటరీ, వ్యాధి నిర్ధరణ గదులు, మందులు ఇచ్చే సిబ్బంది... ఇలా అందరూ మధ్యలోనే వెళ్లిపోతున్నారు. రోగులు క్యూలో నిల్చొని ఉన్నా పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారు. కొన్నిచోట్ల అయితే.. పారా మెడికల్, నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులకు వదిలేసి వెళ్తున్నారు. వీరు వచ్చీ రాని వైద్యచికిత్స చేస్తున్నారు. నేరుగా రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆస్పత్రి అధికారులు ఏనాడూ ఓపీలను ఆకస్మిక తనిఖీలు చేయడం లేదు. ఏదైన సమస్య వచ్చినపుడు వెళ్తున్నారే తప్ప... ఆకస్మికంగా పరిశీలన చేయడం లేదు. ఇదే వైద్యులు, సిబ్బంది విధులకు ఏగనామం పెట్టడానికి కారణం.

విధులపై నిఘా పెంచుతాం

నిజమే.. కొన్ని విభాగాల్లో వైద్యుల హాజరు అస్తవ్యస్తంగా ఉంది. ప్రతి రెండు వారాలకోసారి హెచ్ఓడీల సమీక్ష పెట్టి చెబుతున్నాం. కొందరిలో మార్పు రాలేదు. ఇక నుంచి చర్యలకు ఉపక్రమిస్తాం. బయోమెట్రిక్, సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా వైద్యులపై తగిన చర్యలు తీసుకుంటాం. అంతే కాదు... నేను, ఆర్ఎంఓలు వేర్వేరుగా ఆకస్మిక పరిశీలన చేస్తాం. రోగులకు ఎలాంటి ఇబ్బంది, సమస్య రాకుండా చూస్తాం. మెరుగైన వైద్య చికిత్స అందిస్తాం. ఏదైనా సరే.. రోగుల వైద్యానికే అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.

- డాక్టర్ జగన్నాథ్, వైద్య పర్యవేక్షకుడు, సర్వజన వైద్యశాల

స్థైర్యే.. సాధనే.. విజయం!

◆ ఆత్మస్థైర్యమే వారి ఆయుధం
◆ క్రికెట్‌లో రాణిస్తున్న దివ్యాంగులు


తలపడుతున్న క్రీడాకారులు

ఆటలంటే.. అంత ఆషామాషీ కాదు.. శారీరక దృఢత్వం, మనోస్థైర్యం, సమయపాలన ఉంటేనే రాణించగలరు.. అన్ని అవయవాలు సక్రమంగా ఉన్నవారే పోటీని ఎదుర్కోలేక చతికిల పడిపోతున్నారు.. కానీ కొందరు దివ్యాంగులు మాత్రం సకలాంగులకు ఏమాత్రం తీసిపోమంటూ ఆటల్లో అదరగొట్టేస్తున్నారు.. క్రికెట్‌లో తిరుగులేని విజయాలు సాధిస్తున్నారు.. అభిమానుల ఆదరణ కరవైనా.. ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోయినా ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఆత్మస్థైర్యమే ఆయుధంగా ముందుకెళుతున్నారు. సకలాంగులకు దీటుగా రాణిస్తున్నారు. క్రికెట్‌లో పరుగుల వేట కొనసాగిస్తూ.. రికార్డులు సృష్టిస్తున్నారు.

అనంత నగరపాలిక, న్యూస్‌టుడే: క్రికెట్ ఆడాలంటే ఎంతో కష్టం. బంతి విసరడం, బ్యాటుతో బంతిని కొట్టడం, మైదానంలో బంతిని ఆపడం వంటివి చేయాలంటే పరుగెత్తాల్సిందే. క్రీడాకారుడికి అవయవాలన్నీ సక్రమంగా ఉంటేనే సాధ్యం. కానీ కొందరు దివ్యాంగులు అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్నారు. ఎంతటి కష్టమైనా ఎదుర్కొని.. తాము ఎందులోనూ తీసిపోమంటూ నిరూపిస్తున్నారు. క్రికెట్‌లో సత్తా చాటుతున్నారు. వికలాంగులు, అంధులు సైతం క్రికెట్ ఆడుతున్నారు. అయితే సాధారణ క్రికెట్‌కు ఉన్న ఆదరణ వికలాంగుల క్రికెట్‌కు లేకపోవడం బాధాకరం. ఇటీవలే మహిళా క్రికెట్‌కు ఆదరణ పెరిగింది. అందరూ క్రీడాకారులే. సాధారణ క్రికెట్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారు. అభిమానుల నుంచి ఆదరణ లభిస్తోంది. దివ్యాంగులు, అంధుల క్రికెట్ పోటీలను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జిల్లాలో జాతీయస్థాయి లీగ్ పోటీలు

జాతీయ స్థాయి వికలాంగుల క్రికెట్ లీగ్ పోటీలకు (ఐడీపీఎల్) అనంతపురంలోని నీలం సంజీవ రెడ్డి క్రీడా మైదానం వేదికైంది. ఈనెల 9, 10 తేదీల్లో ఐడీపీఎల్ సన్నాహక మ్యాచులు జరిగాయి. దేశంలోని 24 రాష్ట్రాల్లో ఉన్న దివ్యాంగ క్రికెట్ ఆటగాళ్లను సమన్వయం చేసి 6 జట్లుగా కుదింపు చేశారు. హైదరాబాద్, చెన్నై, దిల్లీ, బెంగళూరు, రాజస్థాన్, ముంబయి జట్లుగా ఏర్పడ్డాయి. ఆరు జట్ల మధ్య సన్నాహక మ్యాచులు గురువారం ముగిశాయి. ఐపీఎల్ తరహాల్లో ఐడీపీఎల్ మ్యాచులు నవంబరు మాసంలో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు అనంతకు రావడం విశేషం. వారిలో అగ్రశ్రేణి క్రీడాకారులు ఉన్నారు.

సొంత ఖర్చులతోనే..



జాతీయ స్థాయిలో క్రికెట్ క్రీడాకారునిగా గుర్తింపు తెచ్చుకోవాలంటే చాలా కష్టం. సొంత ఖర్చులతోనే మేమంతా క్రీడాకారులమయ్యాం. మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారాలు లేవు. ప్రైవేటు క్రీడా సంస్థలు ఇస్తున్న ప్రాధాన్యం ప్రభుత్వం నుంచి ఇవ్వడంలేదు. ప్రతి ఒక్కరిలోనూ క్రీడలపై ఆసక్తి ఉంటుంది. దివ్యాంగులు ఆటల్లో రాణించడం గొప్ప విషయం. ఎంతో దూరం నుంచి అనంతకు రావడం సంతోషంగా ఉంది. ఇక్కడ ఏర్పాట్లు, సహకారం బాగుంది. విభిన్న క్రీడాకారులకు సహకారం, ప్రోత్సాహం, గుర్తింపు ఇస్తే దేశ ప్రతిష్ఠను చాటుతాం.

- రవి బంజారా, రాజస్థాన్ జట్టు

ఆదరణ లేదు

మాది హర్యాన రాష్ట్రం. దిల్లీ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాను. 10 సార్లు జాతీయస్థాయి వికలాంగుల క్రికెట్ పోటీల్లో పాల్గొన్నా. ఇప్పటివరకూ 130 మ్యాచ్‌లు ఆడాను. బెంగళూరు, హైదరాబాద్, ఫరిదాబాద్, జోధ్‌పూర్ తదితర నగరాల్లో క్రికెట్ ఆడా. క్రికెట్ ఆటకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. మేము ఆడేది క్రికెట్టే. కానీ వికలాంగుల క్రికెట్‌కు ఆదరణ లేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారాలు లేవు. దీంతో క్రీడాకారులు కనుమరుగవుతున్నారు. ఇది చాలా బాధాకరం. క్రీడాకారులందరినీ ఆదరించాలి.



- రాకేష్ యాదవ్, దిల్లీ జట్టు సారథి

సరైన వేదికలు అవసరం



2012 నుంచి క్రికెట్ ఆడుతున్నాను. వికలాంగ క్రికెట్‌కు సరైన వేదికలు లేవు. బీడీసీఏ నుంచి రవాణా సదుపాయం మాత్రమే కల్పిస్తున్నారు. ప్రైవేటు ఉద్యోగాలకు సెలవు పెట్టి క్రీడల్లో పాల్గొనాల్సిన పరిస్థితి. వికలాంగుల పరిస్థితి దయనీయంగా ఉంది. బీసీసీఐ జోక్యం చేసుకుని దివ్యాంగులకు రంజీ మ్యాచ్‌లు నిర్వహించాలి. క్రీడలశాఖ పరిధిలో వికలాంగుల క్రీడలు చేర్చాలి. అప్పుడే ప్రోత్సాహం, సహకారం లభిస్తుంది. ఎప్పటికైనా వికలాంగ క్రీడలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధిస్తామనే నమ్మకం ఉంది.

- ఇర్షాద్‌ఖాన్, దిల్లీ జట్టు

14 ఏళ్లుగా ఆడుతున్నా..

నా సొంతూరు అనంతపురం జిల్లా హిందూపురం. వికలాంగుల ఆంధ్ర జట్టుకు నాయకత్వం వహించాను. ఐడీపీఎల్ హైదరాబాద్ జట్టుకు ప్రస్తుతం నాయకత్వం వహిస్తున్నాను. 14 ఏళ్లుగా క్రికెట్ ఆడుతున్నా. ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్నా. సుమారు 100 మ్యాచుల్లో 8 శతకాలు, 50 అర్ధ శతకాలు చేశాను. ప్రైవేటు సంస్థల సహకారం తప్ప, ప్రభుత్వ సహకారం లేదు. బీడీసీఏ సహకారంతో క్రికెట్ ఆడుతున్నాం. ప్రభుత్వం సాయం చేస్తే ఎంతో ముందుకు సాగుతాం. జిల్లాలో ఆర్డీటీ సహకారంతో వికలాంగ క్రీడాకారులు నిలుస్తున్నారు. బీసీసీఐ ఐపీఎల్ మ్యాచులకు సహకరించినట్లే, ఐడీపీఎల్ మ్యాచులకు సహకరించాలి. ప్రతి రాష్ట్రంలోనూ దివ్యాంగుల జట్టు ఉంది. ఆటపై ఉన్న మక్కువే ఇంతదూరం నడిపించింది.



- వసంతకుమార్, హైదరాబాద్ జట్టు

ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



రాజస్థాన్‌లోని హనుమాన్‌ఘడ్ నివాసిని. చైన్నై జట్టు తరఫున క్రికెట్ ఆడుతున్నాను. ఐపీఎల్ తరహాలోనే ఐడీపీఎల్ మ్యాచుల్లో కూడా వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఐడీపీఎల్‌లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రభుత్వం తోడ్పాటునివ్వాలి. ఇతర క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పిస్తున్నట్లే.. దివ్యాంగులకు ఉద్యోగాలు ఇవ్వాలి. కానీ ఎక్కడా అవకాశం కల్పించడం లేదు. తమకు ఉద్యోగాల్లో కోటా ఇస్తూ చట్టం తీసుకురావాలి. **- అర్జున్‌కుమార్, చెన్నై జట్టు**

బాపూజీకి లేఖ రాద్దాం..
బహుమతి పట్టేద్దాం

◆ తపాలా శాఖ ఆధ్వర్యంలో పోటీలు
◆ 15 వరకు గడువు



'బాపూజీ నీపాదారవిందములకు నమస్కరించి రాస్తున్న మొదటి లేఖ.. గ్రామ స్వరాజ్య స్థాపన, దేశ స్వాతంత్ర్య సాధనలో మీ కృషి అనిర్వచనీయం. మీరు నడయాడిన ఈ నేలపై జన్మించడం నా పూర్వజన్మల సుకృతం. ఈ నేలపై మీ జీవన పయనం ఒక కళగా భావిస్తున్నా. ఇలపై మాకు జన్మనిచ్చిన మాతృమూర్తికి ధన్యవాదములు. నిస్వార్థ సేవకునిగా.. శాంతి దూతగా బ్రిటీష్ సామ్రాజ్యాన్ని సత్యాగ్రహం అన్న వజ్రాయుధంతో గడగడలాడించిన దివ్య తేజోమూర్తి నీకు వందనం. మీ జీవన విధానాన్ని, నిరాడంబరతను స్ఫూర్తిగా తీసుకుని నాలో ఉద్భవించిన ఆలోచనలను అక్షర సుమాలుగా కూర్చి లేఖ రూపంలో మీ పాదాలకు సమర్పిస్తున్నా. కర్కశ హృదయులైన బ్రిటీష్ నేతలకు శాంతి కపోతాన్ని, భారతీయుల్లో సౌభ్రాతృత్వాన్ని చాటి శాంతిమార్గంలో భరతమాతకు విముక్తి కల్పించి, అసేతు హిమాచలం వరకు దేశ ఔన్నత్యాన్ని చాటిన, యావత్ భారతీయులకు స్వేచ్ఛా వాయువులను ప్రసాదించిన మీరు మా అందరికీ పూజ్యులు. మీ ఆశయాలు, సిద్ధాంతాలు, జీవన విధానం ఎప్పటికీ, ఎన్నటికీ అనుసరణీయమే. తరతరాలు మారినా అహింసా సిద్ధాంతానికి మీరే ప్రేరణ. ఇలలో ఎవరూ లేరు మీకు సాటి.

ఇట్లు, మీ విధేయుడు.



పుట్టపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జీవన విధానంపై లేఖ రచన పోటీలకు తపాలాశాఖ శ్రీకారం చుట్టింది. 'ప్రియమైన బాపూ మీరు నాకు ప్రేరణ' పేరుతో పోటీలను నిర్వహిస్తోంది. లేఖలు స్థానిక భాషలతో పాటు ఆంగ్లం, హిందీలో రాసి పంపవచ్చు. ఉత్తమ లేఖలకు బహుమతులు అందజేస్తారు. జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయి. విజేతలకు రెండు విభాగాల్లోనూ మూడు రకాల బహుమతులను ప్రకటించారు. ఇక మీదే ఆలస్యం బాపూజీకి లేఖ రాద్దాం.. బహుమతులను పట్టేద్దాం. రాసిన లేఖలను ఆగస్టు 15లోగా పంపాల్సి ఉంటుంది. బహుమతులు గాంధీ జయంతి అక్టోబరు 2న ప్రదానం చేస్తారు.

బహుమతులు ఇలా.. : రచనలు జాతీయ, రాష్ట్ర స్థాయిగా నిర్ణయించారు. జాతీయ స్థాయి లేఖ రచనలో విజేతలకు ప్రథమ రూ.50 వేలు, ద్వితీయ రూ.25 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు అందిస్తారు. అలాగే ప్యాట్రన్ ఆఫ్ పోస్టల్, కంపానియన్ ఆఫ్ పోస్ట్, పోస్ట్‌పాల్ వంటి బిరుదులను ఇస్తారు. ఇక రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.25, రూ.10, రూ.5 వేలు నగదును అందజేస్తారు.

రచనలు ఎలాగంటే..

లేఖా రచనలు తెల్ల కాగితం(ఎ-4సైజు)పై రాసి, కవర్‌లో ఉంచి పంపాలి. అయితే వెయ్యి పదాలకు మించకూడదు. ఒకవేళ ఇన్‌ల్యాండ్ లెటర్‌లో రాస్తే 500 పదాలు మించకూడదు. 18 ఏళ్లలోపు ఓ విభాగం, ఆపై వయసు వారికి మరో విభాగం కింద పోటీలు ఉంటాయి. దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన లేఖల్లో కొన్ని ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి గుజరాత్‌లోని సబర్మతీ ఆశ్రమానికి పంపిస్తారు. అక్కడ పరిశీలించాక జాతీయ స్థాయి విజేతలను ప్రకటిస్తారు. అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా ఆశ్రమంలో నిర్వహించే కార్యక్రమంలో విజేతలకు బహుమతులు, పురస్కారాలు ప్రదానం చేస్తారు. రాష్ట్రస్థాయిలో ప్రతి కేటగిరీలో మూడు ఉత్తమ లేఖలను ఎంపిక చేసి అదేరోజు హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో పురస్కారాలు అందిస్తారు.

లేఖలు ఎక్కడికి పంపాలి..

తాము రాసిన లేఖలను చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్, ఢాక్ సదన్, అబిడ్స్, హైదరాబాద్, 500001 చిరునామాకు పంపాలి. ప్రయత్నించండి.. బహుమతి గెలవండి.



యువ యోచన.. నవ ఆచరణ!

"ఎస్కేయూకు అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం వస్తుందని తెలియగానే పలువురు యువత తమ ఆలోచనలు పంచుకోవడానికి బారులు తీరుతున్నారు. అనంతపురానికి చెందిన హరి అనే యువకుడు సోలార్ ప్యానల్స్‌కు సంబంధించిన సరికొత్త ఆలోచనతో వర్సిటీ యంత్రాంగాన్ని సంప్రదించాడు. సౌరఫలకాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో వాటిని శుభ్రం చేయడం అంత ఈజీ కాదు. ఈక్రమంలో నీరు పోస్తే సులభంగా శుభ్రం చేసే సాఫ్ట్‌వేర్, సాంకేతిక అంశాలతో సంప్రదించాడు."

జనం.. నిపుణుల వాణి.. యువ అంతరంగాన్ని ప్రతిబింబిస్తూ 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

సృజన ప్రోత్సాహానికి కేంద్రం వెన్నుదన్ను

"యువతా.. మీ ఆలోచనే పెట్టుబడి. చాలామంది చాలా ఆలోచనలు చేస్తారు. కొందరు మధ్యలోనే వదిలేస్తారు. అంతరాల్లోకి వెళ్లి అంతు చూసే వారే విజేతలుగా నిలుస్తారు. యువ ప్రతిభను ప్రోత్సహించి నవకల్పనలకు ఊతమివ్వడానికే 'అటల్ ఇంకుబేషన్ నవ కల్పనల మిషన్'. నవకల్పనలు, సృజనలోనే దేశ భవిత ఉంది. సమాజానికి లక్షల్లో సమస్యలు ఉండొచ్చు.. కానీ వాటిని పరిష్కరించేందుకు కోట్ల మెదళ్లు ఉన్నాయి. మీకున్న సామర్థ్యాలను దేవుడు నాక్కూడా ఇచ్చి ఉంటే బాగుండేదని అప్పుడప్పుడు అనిపిస్తుంటుంది."

– ప్రధాని నరేంద్రమోదీ



మంచి ఆలోచనలకు జాతీయ గుర్తింపు

ఎస్కేయూలో అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం

"నవ్యాంధ్రలో పరిశ్రమలకు ఎర్ర తివాచీ పరుస్తున్నాం. పుష్కల రాయితీలు కల్పిస్తున్నాం. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి. మైక్రోసాఫ్ట్, గూగుల్ తదితర కంపెనీలకు భారతీయులే అధిపతులుగా ఉన్నారు. మంచి ఆలోచనలు, ప్రాజెక్టులకు ఊతం ఇవ్వడానికి అంకుర ఇంకుబేషన్ కేంద్రాలు ఉన్నాయి. ఆలోచన మీదైతే డబ్బులు నేనిస్తా. మీ ఆలోచన సఫలం కాకపోయినా నిరాశ వద్దు. ఏదో ఒక కంపెనీలో ఉద్యోగిగా కాకుండా పది మందికి ఉద్యోగాలిచ్చే వారిగా ఎదగాలి." – ముఖ్యమంత్రి చంద్రబాబు



న్యూస్‌టుడే, ఎస్.కె.విశ్వవిద్యాలయం

అవకాశాలు లేవని కూర్చోవాల్సిన అవసరం లేదు. ఓ ఐడియా దిగ్గజ పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దొచ్చు. ఆలోచన మీదైతే అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం మేళవింపు కేంద్రానిది. మీ ఆలోచనలో సమాజ హితం దాగి ఉండొచ్చు.. వ్యాపార కోణమైనా ఉండొచ్చు. ఏదైనా సరికొత్తగా సృజనతో కూడింద్తె ఉండాలి. అలాంటి ఆలోచనలకు ఊతం ఇచ్చి వెన్నుదన్నుగా ఉండేందుకు కరవు సీమకు కేంద్రం నజరానా అందించింది. ఇక ఆలస్యం దేనికి మీలో ఉన్న ఆలోచలకు సానబెట్టి వాటిని ఇంక్యుబేషన్ కేంద్రంలో ఉంచండి. సత్ఫలితాలు సమాజానికి చేరే వరకు నీడలా ఉండటానికి అనంత విద్యాలయంలో 'అటల్ ఇంకుబేషన్ కేంద్రం' కొలువుదీరనుంది. ఈతరుణంలో అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం.. దాని విధి విధానాలు.. నిధులు సమకూరే తీరు.. జిల్లా యువతకు ఒనగూరే ప్రయో



ఎస్కేయూ నైపుణ్యాభివృద్ధి కేంద్రం

అనంతలో ప్రతిభకు ఏమాత్రం కొదవ లేదు. ఆ ఉత్సాహానికి ఊతమిచ్చి మంచి పారిశ్రామికవేత్తలను అందివ్వాలనే ఉద్దేశంతోనే శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం ఏర్పాటు కాబోతోంది. దేశవ్యాప్తంగా కేవలం 13 సంస్థలు, విద్యాలయాలకు మాత్రమే వచ్చిన అవకాశం అనంతకు దక్కింది. యువ ఆలోచనల్లో నవ్యత.. మేటి సృజన.. మెరుపు వేగం ఉంటే వాటిని ఇందులో ఉంచుకొని సమాజానికి ఫలాలు అందించవచ్చు. ఆలోచన యువతది.. అయితే ఆచరణ కేంద్రానిదే.

రాష్ట్ర విభజనతో పలు పరిశ్రమలు అనంతపురానికి వస్తున్నాయి. కియా మోటార్స్‌కు అనుసంధానంగా కనీసం వంద విడిభాగాల చిన్న చిన్న కంపెనీలు రాబోతున్నాయి. చిన్న స్క్రూ మొదలుకొని బోల్టులు ఇతరత్రా అన్నీ ఇతర పరిశ్రమలు అందివ్వాల్సిందే.

బహుళ ప్రయోజనం...

దేశవ్యాప్తంగా అంకుర కేంద్రాలు, స్టార్టప్ ఇంక్యుబేషన్ కేంద్రాలు ఉన్నాయి. ఓ అంచనా ప్రకారం.. భారత్‌లో 18 వేల సార్టప్‌లు, రూ.5 లక్షల కోట్లకు పైగా విలువ చేసేవి ఉన్నాయి. ప్రైవేటు పరిశ్రమల్లో ఉంటే అవి పూర్తిగా డబ్బు ఉన్న వారే పెట్టాల్సి ఉంటుంది. అనంతలో ఏర్పాటు కాబోతున్న అటల్ ఇంక్యుబేషన్ కేంద్రానికి, ప్రైవేటుకు పూర్తిగా వ్యత్యాసం ఉంది. ప్రతిభావంతుల ఆలోచనలకు మాత్రమే అవకాశం ఉంటుందే కానీ.. ఇక్కడ డబ్బు సమస్య ఉండదు. ఆలోచనతో వస్తే అది సమాజంలోకి వెళ్లే వరకు సాంకేతిక సహాయం, ప్రదేశం, నిపుణుల మధ్య సాగుతుంది. కేంద్ర ప్రభుత్వానికి అనుసంధానంగా నడుస్తుండటంతో సులభంగా మార్కెట్‌లోకి తీసుకెళ్లవచ్చు. జీఎస్టీ, ఇతర పన్నులు ఉండవు. ప్రభుత్వాలే సబ్సిడీలు అందిస్తాయి. తయారీ సమయంలోనే ఎవరో ఒక పారిశ్రామికవేత్తను ఆహ్వానించి మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిధులు సమకూరుస్తారు.



ఏఏ ఆలోచనలతో రావొచ్చు...



ప్రధానంగా ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీ సోర్సెస్ (ప్రత్యామ్నాయ ఇంధన వనరులు), అగ్రికల్చర్ బయోటెక్నాలజీకి (రైతుల వ్యవసాయానికి ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానం) ప్రాధాన్యం ఇస్తారు. అనంతలో సహజ వనరులకు కొదవ లేకపోవడంతో ఆయా రంగాల్లో అవకాశం కల్పిస్తారు. టెక్నాలజీ సాఫ్ట్‌వేర్, వైద్యపరికరాలు, బయోసైన్సెస్, లైఫ్ సైన్సెస్, నానో టెక్నాలజీ, ఫ్యాషన్ టెక్నాలజీ, నిర్మాణ రంగం, కంప్యూటర్ హార్డ్‌వేర్, ఈ-బిజినెస్, వైర్‌లెస్, టూరిజం ఇలా ఏ అంశంలో అయినా సరికొత్త ఆలోచనతో రావాలి.

అనంత అన్నదాతకు ఉపయుక్తం



ఎస్కేయూలో కేంద్రం ఏర్పాటు శుభపరిణామం. జిల్లా రైతులకు ఉపయుక్తం అయ్యే అంశాలపై కనుగొనాలి. పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాం. పీజీ అనంతరం పరిశోధన చేయాలనే ఆలోచన ఉంది. పరిశోధనలో భాగంగా ఏదైనా కొత్త అంశాలు వెలుగులోకి వస్తే వాటిని అమలు చేయడానికి ఉపయుక్తం అవుతుంది. అనంత తయారీ కేంద్రంగా అవుతుంది.

- మానస, గౌరమ్మ, పాలిమర్‌సైన్సు

ఆలోచన.. నిశిత కార్యాచరణ

యువత ఏదైనా ఆలోచనతో వస్తే ముందుగా సాధ్యాసాధ్యాలను స్థానికంగా ఉన్న నిపుణుల కమిటీ అధ్యయనం చేస్తుంది. స్క్రీనింగ్ కమిటీ వ్యాపార కోణం, సమాజ హితం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఉపయుక్తం అవుతుందని భావిస్తే.. ఇంకా విస్తృత స్థాయిలో ఉందంటే యువత ఎంపిక చేసుకున్న అంశానికి సంబంధించిన పారిశ్రామికవేత్తలతో అధ్యయనం చేయిస్తారు. ప్రొడక్టు రావాలంటే సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ వయబులిటీ, టెక్నో ఎకనామిక్ ఫీజుబులిటీ (ఆలోచనకు సంబంధించిన బిజినెస్ ప్లాన్) పరిశీలించి ఇంక్యుబేషన్ కేంద్రంలో ఉంచడానికి నిర్ణయిస్తారు. ఒక నెల రోజులు శిక్షణ ఇస్తారు. ఇక సంబంధిత ఆలోచన మార్కెట్‌లోకి వచ్చే వరకు వెన్నంటి ఉంటారు.



ప్రయోగశాలలో ఆలోచనకు బీజం

ఆలోచన కార్యాచరణ సులభతరం



యువతకు మంచి ఆలోచన ఉంటే చాలు సులభంగా కార్యాచరణ చేయవచ్చు. ఆలోచన అంచనా మేరకు ఆయా సంస్థలు ముందుకు వచ్చే వీలుంది. సృజనాత్మక ఆలోచనలు యువతకు ఉపయుక్తం. అనంత ఎక్కువగా వ్యవసాయ ఆధారిత జిల్లా. ఏ పంట ఏ సమయంలో వేయాలి? ఎవరి సహకారం తీసుకోవాలి? విత్తనం.. ఎరువుల సమస్యలు.. వర్షాభావం ఎలా అధిగమించాలనే అంశాలపై వాటికి సంబంధించిన కోడ్ తదితర ప్రక్రియలతో రావొచ్చు. ఇలా ఏతరహా ఆలోచన అయినా ఉపయుక్తంగా ఉంటే వాటిని సమాజానికి తీసుకెళతాం.

- నాగభూషణరాజు, సంచాలకులు

పారిశ్రామిక సహకారం అందిస్తాం



మంచి ఆలోచనతో వస్తే చాలు అందుకు అవసరమైన నిధులు సమకూర్చడానికి పారిశ్రామిక సహకారం అందిస్తాం. ఇప్పటికే ఎస్కేయూ పలు దేశాలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. వీటితో ఆయా దేశాల విశ్వవిద్యాలయాల సహకారం సైతం అందించవచ్చు. ఐదేళ్లపాటు ప్రతి సంవత్సరం నిర్ణీత మొత్తంలో అవకాశం కల్పిస్తాం. ఆలోచనతో వచ్చి పారిశ్రామికవేత్తగా ఎదగాలన్న ఆశయమే కేంద్రం లక్ష్యం.

- రాజగోపాల్, ఉపకులపతి

వానొచ్చిందోచ్..!



వాన నీటిలో జోరున ప్రయాణం

ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. గురువారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఆకాశం మేఘావృతమైంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పడింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి.. భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. మురుగు కాలువలు పొంగి పొర్లాయి. రాకపోకలకు కొంత ఇబ్బంది కలిగినా.. చాలాకాలం తర్వాత వర్షం రావడంతో ప్రజల్లో సంతోషం వ్యక్తమైంది.

– ఈనాడు, అనంతపురం



జలమయమైన నగరంలోని కూడలి

ఎస్సీ, ఎస్టీల సమస్యలపై దృష్టి

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే: దళిత, గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసి అర్జీలు తీసుకుంటున్నాం. ఆయా ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి, పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీరపాండియన్ ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు సరిచూసుకోవాలన్నారు. గురువారం రెవెన్యూభవన్‌లో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్‌లో కలెక్టర్‌తో పాటు జేసీ రమామణి, రెండో జేసీ సయ్యద్ ఖాజా, శిక్షణ కలెక్టర్ వెంకటేశ్వర్, డీఆర్వో మల్లీశ్వరీదేవి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 214 అర్జీలు వచ్చాయి.

★ తన భర్త వీరన్న రహదారి ప్రమాదంలో 2013లో మరణించాడు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.50 వేలు మంజూరు చేశారు. సీఎం క్యాంపు కార్యాలయం నుంచి లేఖ కూడా అందింది. అయితే రెవెన్యూ అధికారులు మొత్తాన్ని ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని గుంతకల్లు హంపయ్యకాలనీకి చెందిన వీరన్న భార్య హనుమంతమ్మ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.


★ గోరంట్ల మండలం బండమీదపల్లి తండా, మిషన్‌తండా, పీపీతండాలలోని భూములను ఎయిర్‌బస్ పరిశ్రమ కోసం కొనుగోలు చేశారు. దీంతో పంటలు వేసుకోక, ప్రభుత్వ రాయితీలు పొందక, నష్టపరిహారం అందక నష్టపోయామని ఆయా గ్రామాల గిరిజనవాసులు జేసీ రమామణికి ఫిర్యాదు చేశారు.

★ అనంత నగరంలోని ఎర్రనేలకొట్టాల, మహాత్మాగాంధీ కాలనీలలో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని ఆయా కాలనీల ప్రజలు అధికారులకు విన్నవించారు.

★ గుత్తి రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబరు 612-బిలో 2.60 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇళ్లు నిర్మించడానికి అర్బీటీ ముందుకొచ్చింది. ఇంటి పట్టాలు ఇస్తే ఇళ్లు నిర్మిస్తామని చెబుతున్నారు. చాలా కాలంగా ఇంటి పట్టాలు అడుగుతూనే ఉన్నారు. అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఇంటి పట్టాలు మంజూరు చేయాలని గుత్తి ఎస్సీ కాలనీవాసులు జేసీని వేడుకున్నారు.

★ అంతా దళిత, గిరిజన రైతులం. 2016 పెట్టుబడి రాయితీ జాబితాల్లో పేర్లు లేవు. మండల వ్యవసాయాధికారులకు అర్జీలు ఇచ్చుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. అర్హులైన రైతులకు పెట్టుబడి రాయితీ మంజూరు చేయాలని నల్లచెరువు, మడకశిర మండలాలకు చెందిన రైతులు అధికారులకు అర్జీలు ఇచ్చుకున్నారు.


సమస్యలు వింటున్న కలెక్టర్ వీరపాండియన్, జేసీ రమామణి తదితరులు


మాట్లాడుతున్న అంకాల్‌రెడ్డి

మహనీయుల త్యాగాలను మరవొద్దు

గుత్తిరోడ్డు (గుంతకల్లు), న్యూస్‌టుడే: దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టడానికి ఎంతోమంది మహనీయులు జీవితాలు, ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలని మరవొద్దని భాజపా జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం పట్టణ అధ్యక్షుడు పట్నం రామాంజనేయులు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో అంకాల్‌రెడ్డి మాట్లాడారు. క్విట్ ఇండియా ఆందోళన ప్రారంభమై 75 ఏళ్లు పూర్తిచేసుకొన్న సందర్భంగా సమావేశాన్ని నిర్వహిస్తున్నందుకు తమకు ఆనందంగా ఉందని చెప్పారు. ఆంగ్లేయులను దేశం నుంచి పంపడానికి ఎన్నో ఆందోళనా కార్యక్రమాలు జరిగాయని అన్నారు. రానున్న రోజుల్లో భాజపా స్వతంత్రంగా ఎన్నికల్లో పోటీచేయడానికి శక్తిని సమకూర్చుకొంటోందని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి సంబంధించి దేశంలో ఈనెల 14వ తేదీ వరకు భాజపా ఆధ్వర్యంలో తిరంగయాత్ర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. సెప్టెంబరు నెలాఖరుకల్లా భాజపా పోలింగ్ బూత్ కమిటీల ఏర్పాటు పూర్తి అవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగాలేవీ?

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించిన యువతకు ఉద్యోగ అవకాశాలు లేక నిర్వేదానికి గురవుతున్నారని సీపీఎం రాష్ట్రకార్యదర్శి మధు తెలిపారు. గురువారం అనంతపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతకు ఉద్యోగ, ఉపాధి భరోసా కల్పించేందుకు రాష్ట్రంలో వెంటనే యూత్ పాలసీని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్న చంద్రబాబు అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా అమలు దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, రుణమాఫీ అంశాలపై పార్లమెంటులో చట్టాలు తీసుకు వచ్చేలా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఓబులు, జిల్లా కార్యదర్శి రాంభూపాల్, కార్యదర్శివర్గ సభ్యులు నల్లప్ప, నగర కార్యదర్శి నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

ఆభరణాలపై హాల్‌మార్క్ తప్పనిసరి

కమలానగర్, న్యూస్‌టుడే: బంగారు, వెండి ఆభరణాలపై బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) హాల్ మార్కు తప్పనిసరిగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల కో ఆర్డినేషన్ కౌన్సిల్ అధ్యక్షుడు చక్రపాణి పేర్కొన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో జిల్లా వినియోగదారుల సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సతీష్‌బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చక్రపాణి హాజరై మాట్లాడారు. వినియోగదారులకు పూర్తి నాణ్యత కలిగిన బంగారు, వెండి ఆభరణాలను మాత్రమే విక్రయించేలా హాల్ మార్క్ విధానాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ప్రతి వ్యాపారి నిబంధనలు పాటించాలన్నారు. జిల్లాలో ఆరు కార్పొరేట్ స్థాయిలో షోరూమ్‌లు, 20 హోల్ సేల్ పెద్ద బంగారు వర్తకులు, 300 పైగా చిన్న వ్యాపారులు, 3000 మందికి పైగా బంగారు ఆభరణాలు తయారు చేసే కార్మికులు ఉన్నారన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం స్వర్ణకారులకు బంగారు వెండి ఆభరణాల తయారీ గురించి, వృత్తి నైపుణ్యత కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ గోపీ, సభ్యులు ఉదయ్‌కిరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధ్యక్షుడు చక్రపాణి

ఈ-కార్యాలయంలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రతి ప్రభుత్వశాఖలో ఈ-కార్యాలయంలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు సాగాలని కలెక్టర్ వీరపాండియన్ ఆదేశించారు. రెవెన్యూభవన్‌లో ఈ-కార్యాలయం, మీకోసం అర్జీలు, ఇతర అంశాలపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి కార్యాలయంలో దస్త్రాలన్నీ ఈ-కార్యాలయంలో జరగాలన్నారు. దీనిపై ప్రతి వారం సమీక్షిస్తామన్నారు. పాత దస్త్రాలన్నీ డిజిటలైజేషన్ చేస్తూ.. ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ-కార్యాలయంలోనే పంపాలన్నారు. మీకోసం, జన్మభూమి మాఊరు, ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్, ఆన్‌లైన్ ఫిర్యాదులు, రైతుసేవలో రెవెన్యూశాఖ, పరిష్కార వేదిక, కమాండ్ కంట్రోల్ రూం, కైజాలా యాప్ నుంచి వచ్చే ఫిర్యాదులతో పాటు సాధారణ రోజుల్లో వస్తున్న ఫిర్యాదుల పరిష్కారం వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ రమామణి, రెండో జేసీ సయ్యద్ ఖాజా, శిక్షణ కలెక్టర్ వెంకటేశ్వర్, డీఆర్వో మల్లీశ్వరీదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు పోలీసు పరేడ్ మైదానంలో సమావేశం

స్వాతంత్ర్య దినోత్సవం ఏర్పాట్లపై శుక్రవారం పోలీసు పరేడ్ మైదానంలో సమావేశం నిర్వహిస్తామని రెండో జేసీ సయ్యద్‌ఖాజా తెలిపారు. ఈ సమావేశంలో వేడుకల్లో చేపట్టే కార్యక్రమాలపై సమీక్షిస్తామన్నారు. అధికారులు హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

కట్టుదిట్టంగా టీటీసీ పరీక్షలు

అనంతపురం విద్య: రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి హాజరైన అభ్యర్థులతో టీటీసీ పరీక్షా కేంద్రం సందడిగా మారింది. గురువారం అనంతపురంలోని రాజేంద్ర నగరపాలకోన్నత పాఠశాలలో టీటీసీ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 533 మందికి గాను 507 మంది హాజరయ్యారు. ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనరు (ఏసీ) గోవిందనాయక్ పరిశీలించారు.

యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు

పీఆర్‌టీవీధి(ధర్మవరం పట్టణం), న్యూస్‌టుడే: పట్టణంలోని పీఆర్‌టీ వీధిలోని యూటీఎఫ్ కార్యాలయంలో గురువారం ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి జయచంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు హనుమంతురావు, లక్ష్మయ్య, ఆంజనేయులు, రామకృష్ణనాయక్, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అమాత్యులూ జిల్లాపై దృష్టి సారించండి..


మాట్లాడుతున్న కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు

గోరంట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో ఇద్దరు మంత్రులు, 13 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, జడ్పీ ఛైర్మన్, నలుగురు ఎమ్మెల్సీలు అధికారపార్టీకి చెందిన వారు ఉన్నప్పటికీ ప్రజలకు ఒరుగుతున్నది శూన్యమని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటా సత్యం విమర్శించారు. గోరంట్లలో గురువారం జరిగిన ఓ వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు తొమ్మిది రకాల నిత్యావసరాలు అందించామని, నేడు అధికారపార్టీ కేవలం బియ్యానికి పరిమితం చేయడమంటే ప్రజలను ఏవిధంగా మోసం చేస్తున్నట్లో గుర్తించాలన్నారు. హిందూపురం నియోజకవర్గానికే 3,500 పింఛన్లు మంజూరు చేయడం అభినందనీయమని, జిల్లాలో మిగిలిన 13 నియోజకవర్గాలకు ఎన్ని మంజూరు చేశారని ప్రశ్నించారు. 2000లో పుట్టపర్తితో రైల్వేస్టేషన్ ఏర్పాటు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాటి మంత్రిగా నిమ్మల కిష్టప్ప పుట్టపర్తి-చిక్కబళ్లాపురం మధ్య రైల్వేలైను ఏర్పాటుకు హామీఇచ్చారని ఇంత వరకు కార్యరూపం దాల్చలేదని విమర్శించారు.

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మండల కన్వీనర్ నరసింహులు, నాయకులు రాజారెడ్డి, మండల యువ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరగుప్తా పాల్గొన్నారు.

10వేల యూనిట్ల రక్తాన్ని సేకరిద్దాం


మాట్లాడుతున్న డాక్టర్ అనిల్‌కుమార్

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ఈఏడాది అదనంగా 10వేల యూనిట్ల రక్తాన్ని సేకరిద్దాం. ఇందుకు ప్రతి రక్తనిధి ఆధ్వర్యంలో విధిగా నెలలో రెండు వైద్య శిబిరాలను నిర్వహించాలని అదనపు డీఎంహెచ్‌ఓ(ఎయిడ్స్) డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య కార్యాలయ సభా మందిరంలో ఐసీటీసీ, ఏఆర్‌టీ, సుఖవ్యాధులు, ఎన్జీఓ, రక్తనిధి వైద్యాధికారులు, కౌన్సిలర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవకుల రక్తదాన ప్రక్రియను ప్రోత్సహించాలన్నారు. ప్రతి రక్తనిధి కేంద్రంలోనూ తగిన వసతులు కల్పించాలని సూచించారు. ప్రతి ఏటా కంటే ఈఏడాది అదనంగా 10వేల యూనిట్ల రక్తాన్ని సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణలో ఎన్జీఓల పాత్ర, భాగస్వామ్యం సరిగా లేదన్నారు. ఈ సమావేశంలో రక్తనిధి వైద్యాధికారులు శివకుమార్, సుబ్బరాయుడు, మనోరంజన్, వీరప్రసాద్, నిహారిక, డీపీఎం వెంకటరత్నం, పర్యవేక్షకులు జీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

13న నేత్ర వైద్య శిబిరం

అనంతపురం(వైద్యం): ఈనెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట దాకా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ నిర్వాహకుడు వెంకటరమణ తెలిపారు. అనంత నగరం గిల్డ్‌ఆఫ్ సర్వీసు పాఠశాలలో శిబిరం ఉంటుంది. బెంగళూరు శంకర్ కంటి ఆస్పత్రి, లయన్స్ క్లబ్ సంయుక్త సారథ్యంలో నిర్వహిస్తున్నాం. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రోగాల గూళ్లు.. నిర్లక్ష్య సంకెళ్లు




అనంతలో ఓ హాస్టల్‌లో విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యురాలు

- వసతిగృహాలకు వెళ్లని వైద్యులు
- విద్యార్థులకు అందని వైద్య చికిత్సలు
- కాకిలెక్కలతో ప్రభుత్వానికి బురిడీ
- దిక్కులేని పట్టణ వసతి గృహాలు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్య పరీక్షల విధానం అటకెక్కింది. ప్రస్తుతం అంటువ్యాధులు, విష జ్వరాల బారిన పడుతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సంబంధిత వసతిగృహాలకు వెళ్తున్నట్లు.. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్లు కాకి లెక్కలతో ఏకంగా ప్రభుత్వానికే బురిడీ కొట్టిస్తున్నారు. ప్రతి నెలా ఈ తరహా మోసం సాగుతోంది.



జిల్లాలోని అన్ని వసతి గృహాలను సందర్శించి.. వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా కేంద్రానికి నివేదికలు వస్తున్నాయి. క్షేత్రస్థాయిలో దీనికి భిన్నంగా ఉంది. సగానికి సగం వసతి గృహాల్లో అసలు పరీక్షలు చేయనట్లు తేలింది. జిల్లా కేంద్రం నుంచి ఏనాడూ సంబంధిత శాఖలు పరిశీలించిన దాఖలాలు లేవు. వీరి నిర్వాకం మూలంగా పేద విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ గురించి వాకాబు చేసే నాథుడే లేరంటే అతిశయోక్తికాదేమో!. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనూ ఇదే దుస్థితి సాగుతోంది. జూన్‌లో ఏ వసతిగృహంలో పరీక్షలు జరగలేదు. జులైలో అన్ని హాస్టళ్లకు వెళ్లినట్లు నివేదికలు పంపడం గమనార్హం.

★ నెలకు రెండు సార్లు తప్పనిసరి!

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల సంక్షేమ వసతి గృహాలు మొత్తం 170 ఉన్నాయి. వీటిలో 19,680 మంది విద్యార్థులు చదువుతున్నారు. కేటగిరీల వారీగా పరిశీలిస్తే... ఎస్సీ హాస్టళ్లు 75 ఉంటే.. ఇందులో 5,408 మంది ఉన్నారు. ఎస్టీ గృహాలు 17 ఉంటే.. ఇక్కడ 1633 మంది దాకా ఉన్నారు. 78 బీసీ హాస్టళ్లల్లో మొత్తం 12,639 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మున్సిపల్ పాఠశాలల్లో చదువుతున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నెలా ఒకటి నుంచి ఐదో తేదీ లోపు అనువైన రోజున పీహెచ్‌సీ వైద్యులు సమీప వసతి గృహాలను సందర్శించాలి. సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలి. ఆ తర్వాత ఏవైన రుగ్మతలతో బాధపడే పిల్లల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాలి. అవసరమైతే రెఫరల్ ఆస్పత్రులకు పంపాలి. ఆ తర్వాత 8వ తేదీలోపు గృహాలను సందర్శించినట్లు ప్రత్యేక నివేదికలను డీఎంహెచ్‌ఓ కార్యాలయానికి పంపాలి. ఇక 15 నుంచి 30వ తేదీ మధ్యలో ఏదో ఒక రోజు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పారామెడికల్ సిబ్బంది వెళ్లాలి.

★ ఊసేలేని పరీక్షలు

విద్యా సంవత్సరం మొదలై రెండు నెలలు పూర్తవుతున్నా.. సగానికి సగం వసతిగృహాలకు వైద్యులే వెళ్లడం లేదన్నది అక్షర సత్యం. అక్కడక్కడ అడపాదడపా చుట్టచూపుగా వెళ్లి వస్తున్నారు. ఇక పారామెడికల్ సిబ్బంది అసలు వెళ్లడం లేదు. జిల్లాలో 80 ప్రాథమిక ఆరోగ్యకేంద్రా(పీహెచ్‌సీ)ల్లో పని చేసే వైద్యులు హాస్టళ్లకు వెళ్తున్నట్లు నివేదికలు పంపుతున్నారు. ఈ ప్రకారం జులై, ప్రస్తుత నెలలో అన్ని గృహాలకు వెళ్లినట్లు రిపోర్టులు పంపడం విశేషం. క్షేత్ర స్థాయిలో చూస్తే సగానికి సగం గృహాలకే వెళ్లలేదు. ప్రధాన పట్టణాలైన అనంత నగరం, హిందూపురం, తాడిపత్రి, కదిరి, గుంతకల్లు, రాయదుర్గం, ధర్మవరం పట్టణాల్లో ఉన్న సంక్షేమ వసతిగృహాలకు ఎవరూ వెళ్లడం లేదు. ఇక్కడ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ పనిచేసే వైద్యులు క్షేత్ర పరిశీలనకు సంబంధం లేదంటూ తప్పించుకుంటున్నారు. గతంలో యూహెచ్‌సీలు ఉన్నపుడు హాస్టళ్లకు వెళ్లేవారు. తమకు ఏవిధమైన సంబంధం లేదని అపోలో ఆస్పత్రుల యాజమాన్యం చెబుతోంది. దీనిపై యంత్రాంగం ఎటూ తేల్చలేకపోతోంది.

విధిగా వెళ్లాల్సిందే..

- డాక్టర్ కె.వెంకట్రమణ, డీఎంహెచ్‌ఓ

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సంబంధిత పీహెచ్‌సీ వైద్యులు తమ పరిధిలోని వసతిగృహాలకు వెళ్లాలి. అంటువ్యాధులు, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలి. ఆ తర్వాత విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చూడాలి. జిల్లా అంతటా పరీక్షలు చేస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. క్షేత్ర పరిశీలనకు వెళ్లినపుడు విధిగా ఆకస్మిక తనిఖీ చేస్తాం. తప్పుడు రిపోర్టులు పంపిస్తే కఠిన చర్య తీసుకుంటాం. దీనిపై విచారణ చేయిస్తాం.

వైద్యపరీక్షల జాడే లేదు

కదిరి, న్యూస్‌టుడే: కదిరిలోని కస్తూర్బా వసతిగృహంలో సందర్శించిన దాఖలాలు కనిపించలేదు. కదిరి పట్టణంలోని ఎస్సీ వసతిగృహంలో 60 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరు అనారోగ్యానికి గురైతే వసతి గృహ సిబ్బందే ఆసుపత్రికి తీసుకెళ్తున్నారు. పిల్లల ఆరోగ్యపరిస్థితిపై తగు సూచనలు చేయాల్సిన వైద్యులు గత ఏడాదినుంచి ఇప్పటి వరకు పట్టించుకోవటంలేదు. ప్రస్తుతం పిల్లలు దగ్గు, జలుబు, జ్వరం వట్టి సమస్యలకు గురవుతున్నారు. అనారోగ్యానికి గురైన పిల్లలను వసతిగృహం సిబ్బందే ఆసుపత్రికి తీసుకెళ్తున్నారు. నయంకాని పరిస్థితిలో విద్యార్థులను ఇళ్లకు పంపుతున్నారు. ఫలితంగా ఆరోగ్యం క్షీణించడమే కాకుండా విద్య కూడా కుంటుపడుతోంది. పిల్లలకు ఎదురవుతున్న సమస్యలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించేవారి ఆచూకీ లేకపోవటంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించడం లేదని హాస్టల్ సిబ్బంది సైతం ఉన్నతాధికారులకు విన్నవించారు. ఇకనైనా వైద్యులు స్పందించి విద్యార్థులకు మెరుగైనా వైద్యపరిక్షలు చేయాల్సిన అవసరం ఉంది.



ఎస్సీ వసతి గృహంలోని విద్యార్థులు

అంతా నామమాత్రం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: వసతిగృహాల్లో వైద్య సేవలు అంతంత మాత్రంగా అందుతున్నాయి. పట్టణంలో సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహాలు రెండు, బాలికలవి రెండు, బీసీ బాలుర వసతిగృహం ఒకటి ఉన్నాయి. పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం-1, 3, బాలికల-1 వసతి గృహాలు ముద్దినాయనపల్లి పీహెచ్‌సీ పరిధిలో, బాలికల సంక్షేమ వసతి గృహం-2, బీసీ బాలుర వసతి గృహం పట్టణంలోని సీహెచ్‌సీ పరిధిలో ఉన్నాయి. నంబర్-3 వసతి గృహం పరిశీలించగా ఎంపీహెచ్‌ఓ, నర్సులు ప్రతి నెల వచ్చి అవగాహన కల్పించి, ఆరోగ్యం బాగోలేని విద్యార్థులకు మందులు ఇచ్చినట్లు సందర్శకుల(విజిటింగ్) పుస్తకంలో నమోదు చేశారు. వైద్యాధికారి మాత్రం ఏ వసతి గృహాన్ని సందర్శించలేదు. మిగిలిన సమయాల్లో ఆయా వసతి గృహాల వార్డెన్లు పిల్లలను ఆసుపత్రికి తీసుకువెళ్లి పరీక్షలు చేయించుకుని వస్తున్నారు. ఇంత మందికి మందులు ఇచ్చామని రిపోర్టులు పంపుతున్నారు. పారదర్శకంగా వైద్యాధికారి వెళ్లి పరీక్షలు చేయడం లేదు.



వైద్యం.. అందని దైన్యం

పుట్టపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పుట్టపర్తి పట్టణంలో మూడు ప్రభుత్వ వసతిగృహాలు ఉన్నాయి. వీటిలో రెండు బాలుర, ఒకటి బాలికల వసతిగృహాలు ఉన్నాయి. ఇందులో రెండు ఎస్సీ, ఒకటి బీసీ వసతి గృహం ఉంది. ఒక్కో వసతి గృహంలో 128 నుంచి 140 మంది వరకు విద్యార్థులు వసతి పొందుతున్నారు. బాలికల వసతిగృహంలో వైద్యం పరిస్థితి దయనీయంగా ఉంది. హాస్టల్ సిబ్బందే వైద్యం అందిస్తున్నారు. బాలుర గృహంలో సిబ్బందితో పాటు వైద్యుడు వెళ్లి వైద్యం అందించినట్లుగా దస్త్రాలు చెబుతున్నాయి. బాలికల వసతి గృహంలో 2016 విద్యా సంవత్సరంలో ఒక రోజు మినహా వైద్యుడు మిగిలిన నెలల్లో సిబ్బందే వైద్యం అందించారు. ఈ విద్యా సంవత్సరంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మినహా సందర్శనలేదు. బాలుర వసతి గృహంలో ప్రతి నెల నిర్దేశిత సమయానికి కాకుండా ప్రతి నెల 9, 10వ తేదీల్లో వైద్యుడు సందర్శించి వైద్యం అందించారు. పారా మెడికల్ సిబ్బంది నెలలో రెండు దఫాలు వసతి గృహం సందర్శించాలి. అలా జరగలేదు. ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల ఓపీ ఎక్కువ ఉండటం, మూడు వసతి గృహాలు ఉండటంతో నిర్దేశిత సమయానికి వెళ్లి వైద్యం అందించలేక పోయామని వైద్యుడు చెబుతున్నారు.



బాలికల వసతి గృహం

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

ప్రతిభ



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కొలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరీజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకనాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్థుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేద్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేద్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహజీబ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేద్కర్

44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేద్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరీజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petro-chemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus

8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million

13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India

16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



a) Uganda
b) Canada
c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్! బుజ్జీ!!

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!

శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?
తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- తోట తిరుపతిరావు, *విశాఖపట్నం*

తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?
బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- మంగళపెల్లి కొమురయ్య, *తొర్రూరు*


చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- ఎం. నాగభూషణం, *మహబూబ్‌నగర్*

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.



ఐదు తేడాలు కనుక్కోండి



పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్టు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- ఆర్. టీనా శ్రీభవిష్య, *విజయనగరం*

మంచు గడ్డలు మునగవెందుకు?



ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- బి. రాజేశ్వర్, *పాన్కల్*

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, *నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)*

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

ఒప్పంద ఉద్యోగులకు న్యాయం చేయరూ..

అనంతపురం(విద్యుత్తు), న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులు గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యుత్తు ఒప్పంద ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ఛైర్మన్ నాగార్జున తెలిపారు. గురువారం అనంతపురంలోని పాతూరు విద్యుత్తు కార్యాలయంలో నిర్వహించిన ఆ కమిటీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 21వేల మందిని విద్యుత్తుశాఖలో విలీనం చేశారని గుర్తుచేశారు. అలాగే ఏపీలో కూడా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒప్పంద విద్యుత్తు ఉద్యోగుల సమస్యలపై విద్యుత్తుశాఖ ట్రేడ్‌యూనియన్ నాయకులతో చర్చించి వారి మద్దతును కూడగట్టేందుకు ఈనెల 12న పాతూరు విద్యుత్తు కార్యాలయం ఆవరణలో ఐక్యకార్యాచరణ కమిటీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ట్రేడ్‌యూనియన్ నేతలందరినీ ఆహ్వానించామన్నారు. న్యాయమైన కోర్కెల సాధన కోసం చేపడుతున్న కార్యక్రమాలకు విద్యుత్తు సంఘాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ నాయకులు ఉపేంద్ర, రాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

నేడు ఆర్డీఓ కార్యాలయం ముట్టడి

కోవూరునగర్(అనంతపురం), న్యూస్‌టుడే: జిల్లాల్లో ఏర్పడిన కరవును జాతీయవిపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ శుక్రవారం ఉదయం 10గంటలకు అనంతపురంలోని ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్లా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
- ★ ఆయుష్ (ఉ. 6:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వాముకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహాంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee — ఉదయం: 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

maa — ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — ఉదయం: 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO SIMPLY THE BEST. — ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మ్యూటెంట్ నింజా టర్టెల్స్, **మధ్యాహ్నం:** 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, **సాయంత్రం:** 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, **రాత్రి:** 09-00 కుంగ్ ఫూ పాండా 2.

వేరుసెనగలో దిగుబడి పెంచే పోషక యాజమాన్యం



నూనె గింజల పంటల్లో వేరుసెనగ ప్రధానమైనది. కాయ బాగా వృద్ధిచెంది గట్టి విత్తనంతో పాటు అధిక నూనె శాతం కలిగి ఉండటానికి సరైన పోషక యాజమాన్యం చాలా అవసరమని డాక్టర్ కేఎల్‌రావు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పి. వెంకటసుబ్బయ్య, వి. జ్యోతి, రాజశ్రీ వివరించారు.

దుక్కిలో వేయాల్సిన ఎరువులు

- ★ ఆఖరి దుక్కిలో ఎకరానికి 4-5 టన్నుల సేంద్రియ ఎరువు వేయాలి. సిఫారసు చేసిన మొత్తం భాస్వరం, అనగా 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 33 కిలోల మ్యూరేట్ పొటాష్‌ను ఆఖరి దుక్కిలో వేసుకోవాలి.
- ★ వేరుసెనగ లెగ్యూమ్ కుటుంబానికి చెందిన మొక్క కనుక మొక్క వేరు బుడిపెలలో గాలిలోని నత్రజనిని స్థిరీకరించే బాక్టీరియా ఉండటం వలన తక్కువ మోతాదులోనే నత్రజని ఎరువుల అవసరం ఉంటుంది.
- ★ ఎకరానికి 18 కిలోల యూరియాను విత్తనాలను విత్తే సమయంలోను, 9 కిలోలు విత్తిన 30 రోజుల తర్వాత తొలిపూత దశలో వేసుకోవాలి.
- ★ వేరుసెనగలో నూనె, కాయ అభివృద్ధికి కాల్షియం, గంధకం పోషకాలు అవసరం.
- ★ సాధారణంగా నేలలోను, పొలానికివేసే సేంద్రియ ఎరువులద్వారా చాలావరకు పైరుకు కావాల్సిన మోతాదులో ఇతర పోషకాల అందుతాయి. కానీ ఒక ఏడాదిలో, ఒకే భూమిలో, ఒకటికన్నా ఎక్కువ సార్లు పంటలు పండించడం, సిఫారస్ మేరకు సేంద్రియఎరువులు వాడకపోవడం, కాల్షియం, గంధకంలేని సంకీర్ణ ఎరువులను రైతులు విరివిగా వాడుతుండటం మొదలైన కారణాల వల్ల పోషకలోపాలు పైర్లపై కనపడుతున్నాయి.
- ★ ముఖ్యంగా వేరుసెనగలో కాల్షియం, గంధకం లోపాల వల్ల దిగుబడులు బాగా తగ్గే ప్రమాదం ఉంది. ఆయా లోపాలను సకాలంలో గుర్తించి తగిన నివారణ చర్యలను చేపట్టాలి.

జిప్సం వాడకం

- ★ కాల్షియం లోపించినపుడు లేత ఆకులు ముడుచుకుని వంకరలు తిరగటం, ఆకులు కొసల నుండి ఎండిపోవటం, వేర్లు పెరగక వేరుకుళ్లు రోగం రావటం, కాండం బలహీనంగా ఉండి తప్పకాయలు ఏర్పడటం మొదలైన లక్షణాలతో పైరు సరిగా ఎదగక దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది.
- ★ గంధకం లోపం పైర్లపై ఏర్పడినపుడు లేత ఆకులు చిన్నవిగా ముడుచుకుని కాండం పొట్టిగా, సన్నగా ఉండి వేరు బుడిపెలు తక్కువగా ఉండటంవల్ల వాతావరణం నుంచి సరిగా నత్రజనిని గ్రహించలేక పెరుగుదల నెమ్మదిగా ఉంటుంది. నూనె శాతం, దిగుబడులు గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది.
- ★ కనుక రైతులు వేరుసెనగ పైరులో కాల్షియం, గంధకం పోషకాలను అందించడానికి, ఈ రెండు పోషకాలు విరివిగా, చౌకగా లభించే జిప్సంను వాడుకోవడం ఎంతో మంచిది.
- ★ జిప్సంలో కాల్షియం 24 శాతం, గంధకం 18 శాతం ఉంటుంది. ప్రతి 100 కిలోల జిప్సంను పైరుకు అందించినపుడు.. 24 కిలోల కాల్షియం, 18 కిలోల గంధక నేలకు చేరుతుంది.
- ★ ఎకరా వేరుసెనగ పంటకు నీటిపారుదల కింద 200 కిలోల జిప్సంను తొలి పూత సమయంలో మొక్కల మొదళ్ల దగ్గర చాళ్లలో వేసి కలుపు తీసి మొక్కల మొదళ్ళకు మట్టిని ఎగదోయాలి.
- ★ వర్షాభావ పరిస్థితులలో జిప్సంను విత్తిన 45 రోజులలో అనగా ఊడలు దిగే సమయంలో రెండో కలుపు తీతకు ముందు వేసి కలుపు తీసి మొక్కల మొదళ్ళకు మట్టిని ఎగదోయాలి. ఈ విధంగా చేయటం వల్ల కాల్షియం, గంధకం పోషకాలు పైరుకు కావాల్సిన మోతాదులో అంది గింజ నూనె దిగుబడికి ఎంతగానో ఉపయోగపడి మంచి దిగుబడులు పొందవచ్చు.

సూక్ష్మపోషక లోపాలు

- ★ వేరుసెనగలో సూక్ష్మపోషకాలైన జింకు, ఇనుము, బోరాన్ లోపం అక్కడక్కడా కనపడుతుంది.
- ★ జింకు లోపించిన మొక్కల్లో, మధ్య ఆకులు చిన్నవిగా మారి గుబురుగా కనిపిస్తాయి. మొక్కలు గిడసబారి ఆకుల ఈనెల మధ్య భాగం పసుపుగా మారుతుంది. ఈ లోప లక్షణాలు కనబడిన వెంటనే ఎకరానికి 400 గ్రాముల జింకు సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి.
- ★ ఇనుపధాతు లోపం నల్లరేగడి నేలల్లో అధిక తేమ ఉన్నపుడు కనిపిస్తుంది. లేత ఆకులు పసుపు పచ్చగాను, తెలుపుగాను మారతాయి. ఈ లోప లక్షణాలు కనపడిన వెంటనే ఎకరానికి కిలో అన్నభేది, 200 గ్రాముల నిమ్మ ఉప్పును 200 లీటర్ల నీటిలో కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి.
- ★ భూసార పరీక్షల ద్వారా నేలలో బోరాన్ లోపం ఉన్నదని తెలుసుకున్నపుడు ఎకరానికి 4 కిలోల బోరాక్స్‌ను విత్తేటపుడు వేసుకోవాలి.

– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు (వ్యవసాయం)



శ్రీరామ్, జ్ఞాన జంటను ఆశీర్వదిస్తున్న మంత్రులు అయ్యన్నపాత్రుడు, కామినేని, దేవినేని, ఎమ్మెల్యే బాలకృష్ణ, స్పీకర్ కోడెల తదితరులు

సందడిగా పరిటాల శ్రీరామ్ నిశ్చితార్థం

ఈనాడు, అనంతపురం: మంత్రి పరిటాల సునీత పెద్ద కుమారుడు పరిటాల శ్రీరామ్ వివాహ నిశ్చితార్థ వేడుక హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం వేడుకగా జరిగింది. నార్పల మండలం బొందలవాడకు చెందిన లాలం రమణ, సుశీల దంపతుల కుమార్తె జ్ఞానతో శ్రీరామ్ నిశ్చితార్థం జరిగింది. ఈ వేడుకకు శాసన సభాపతి కోడెల శివప్రసాదరావు, మంత్రులు దేవినేని ఉమ, కాలవ శ్రీనివాసులు, అయ్యన్నపాత్రుడు, కామినేని శ్రీనివాస్, సినీ నటుడు, హిందూపురం

హాజరైన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఇంటెలిజెన్స్ డీజీ వెంకటేశ్వరరావు, విశాఖ నగర పోలీస్ కమిషనర్ యోగానంద్, 'ఈనాడు' సంస్థల ఎండీ సీహెచ్ కిరణ్, సినీ నటులు నారా రోహిత్, నందమూరి తారక్, మంచు లక్ష్మి, విష్ణు, సునీల్, సినీ డైరెక్టర్ ఎన్.శంకర్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రజాప్రతినిధులు బీకే పార్థసారథి, పయ్యావుల కేశవ్, పల్లె రఘునాథరెడ్డి, శమంతకమణి, యామినీబాల, ఈరన్న, చమన్, మాజీ మంత్రి పీతల సుజాత తదితరులు హాజరై శ్రీరామ్, జ్ఞాన జంటను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వీరి వివాహం అక్టోబరు 1న రామగిరి మండలం వెంకటాపురంలో నిర్వహించేలా లగ్నపత్రిక రాశారు.

వాణిజ్య శాఖ పనితీరు భేష్

రాయలసీమ అధికారులకు ర్యాంకులు

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: రాయలసీమ జిల్లాల్లోని వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారుల పనితీరు భేషుగ్గా ఉంది. వీరు ర్యాంకుల సాధనలో ముందంజలో నిలిచారు. వాణిజ్య పన్నుల శాఖ 2016-17 సంవత్సరానికి సంబంధించి జిల్లాల వారీగా అధికారుల పనితీరును పరిశీలించి ర్యాంకులు కేటాయించింది. రాష్ట్రంలో 13 జిల్లాల్లోని సంయుక్త కమిషనర్ల (గతంలో వీరి హోదా డిప్యూటీ కమిషనర్) పనితీరుపై సర్వే చేశారు. అందులో రాయలసీమ జిల్లాలకు చెందిన ముగ్గురు సంయుక్త కమిషనర్లు టాప్10లో నిలిచారు. వ్యాట్ డీలర్లు జీఎస్టీలోకి మారేలా చర్యలు తీసుకోవడం, వ్యాపారులతో సదస్సులు, సందేహాల నివృత్తికి సహాయ కేంద్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో కృషి చేసిన అధికారులకు ర్యాంకులు కేటాయించారు. జిల్లాలో జేటీసీ కల్పన సారథ్యంలో జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సర్కిల్‌లో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యాపారుల సందేహాలను నివృత్తి చేసేలా చర్యలు తీసుకున్నారు. జిల్లాలో 16వేల మంది వ్యాపారులను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చారు. జిల్లా శాఖ సంయుక్త కమిషనరు జి.కల్పన మూడో ర్యాంకు సాధించారు. సీటీఓ స్థాయి అధికారుల్లో (ఇప్పుడు హోదా ఏసీ) అనంతపురం నాగేందర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చిత్తూరు శ్రీనివాసులునాయుడు టాప్10లో ఉన్నారు.

సదరమ్‌కు సెలవు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉన్న సదరమ్ శిబిరానికి నాలుగు రోజులు సెలవులు ఉంటాయని డీఆర్‌డీఏ-వెలుగు పీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 12న రెండో శనివారం, 13న ఆదివారం, 14న కృష్ణాష్టమి, 15న స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని సెలవులు ఉన్నట్లు చెప్పారు. 16 నుంచి యథావిధిగా పని చేస్తుందన్నారు. ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించాలన్నారు.



ఇస్కాన్ మందిరంపై కమ్ముకున్న మేఘాలు

జిల్లాలో రోజూ మేఘాలు కమ్ముకుంటాయి.. వర్షం ఊరించి ఉసూరుమనిపిస్తోంది. రైతులు నిత్యం మేఘాల వైపు ఆశగా చూస్తుండిపోతున్నారు. అనంతపురం నగర శివారులోని ఇస్కాన్ మందిరం కృష్ణాష్టమి వేడుకలకు సిద్ధం అవుతుండగా.. ఆలయంపై మేఘాలు కమ్ముకుని.. ఊరిస్తున్నాయి. గురువారం ఈ దృశ్యం పలువురిని కనువిందు చేసింది.

- ఈనాడు, అనంతపురం

ముగిసిన ఐడీపీఎల్ క్రికెట్ పోటీలు

అనంత నగరపాలిక: జాతీయ వికలాంగుల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. నగరంలోని నీలం సంజీవరెడ్డి క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు పోటీలు జరిగాయి. 24 రాష్ట్రాల వికలాంగ క్రికెట్ క్రీడాకారులను 6 జట్లుగా ఏర్పాటు చేసి ఐడీపీఎల్ సన్నాహక మ్యాచ్‌లు నిర్వహించారు. బుధవారం ఈ మ్యాచ్‌లను కలెక్టర్ వీరపాండియన్ ప్రారంభించారు. గురువారం రాజస్థాన్, చెన్నై జట్ల మధ్య ఉదయం మ్యాచ్ జరిగింది. రాజస్థాన్‌పై చెన్నై జట్టు గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ జట్టు 16.1 ఓవర్లలో 98 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో అభయ్ 37 పరుగులు, కులదీప్ 18 పరుగులు చేశారు. చెన్నై జట్టు బౌలర్లు హిమేష్ 3 వికెట్లు, వారిస్ 2, ఆరిఫ్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన చెన్నై జట్టు 14 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 102 పరుగులు చేసి విజయం సాధించింది. మధ్యాహ్నం తొలుత బ్యాటింగ్ చేసిన దిల్లీ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసింది. 73 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బెంగళూరు జట్టు 9.1 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 73 పరుగులు చేసి విజయదుంధుబి మోగించింది.

స్టాఫ్‌నర్సుల ప్రతిభా జాబితా విడుదల

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: జిల్లాలోని సీమాంక్ ఆస్పత్రులు, ఇరవై నాలుగు గంటల పీహెచ్‌సీల్లో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రాథమిక ప్రతిభా జాబితాను విడుదల చేసినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట్రమణ తెలిపారు. ఈ జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఈ నెల 16 వరకు అభ్యర్థుల కోసం ఉంచుతారు. ఏవైన అభ్యంతరాలు ఉంటే 16వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ఆధారాలతో వినతి ఇవ్వవచ్చని డీఎంహెచ్ఓ తెలిపారు.

శ్రీఖాద్రినారసింహుడి ఆలయ సమాచారం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనారసింహుడి ఆలయంలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి భక్తులకు స్వామి వారి దర్శనం ఉంటుంది. ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య 18 అభిషేకాలు, మూడు స్వర్ణకవచ సేవలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు స్వామి వారికి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. శుక్రవారం సందర్భంగా అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 వరకు భక్తులకు స్వామి వారి దర్శనం కొనసాగుతుంది. స్వామి వారి నిత్యాన్నదానంలో గురువారం 464 మంది భోజనం చేశారు.

డిగ్రీ, పీజీ సెమిస్టర్ ఫలితాలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన డిగ్రీ, పీజీ రెండో సెమిస్టర్ ఫలితాలు ఉపకులపతి రాజగోపాల్ విడుదల చేశారు. గురువారం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఫలితాలను ప్రకటించారు. బీఏ 29, బీఎస్సీ 47, బీకామ్ 57 శాతం ఉత్తీర్ణత లభించింది. పీజీ ఎంఏలో 92 శాతం, ఎంఎస్సీ 76 శాతం, ఎంకామ్‌లో 80 శాతం లభించింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేస్తున్న బయోమెట్రిక్ యంత్రాలను వీసీ పరిశీలించారు. ప్రధానాచార్యులు రంగస్వామి, ఉప ప్రధానాచార్యులు పద్మశ్రీ, విద్యాసమన్వయ కర్త శివచంద్ర, పరీక్షల నిర్వహణ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఫలితాలు విడుదల చేస్తున్న ఉపకులపతి రాజగోపాల్

ఆదారిలో.. స్తంభించాల్సిందే..!

ఆ దారిలో ప్రయాణం సాగదు. వాహనాల రాకపోకలు స్తంభించాల్సిందే. అనంతపురం నగరంలోని జీసెస్‌నగర్ సమీపంలో ఉన్న విద్యుత్తు ఉపకేంద్రం ఎదుట ఉన్న ప్రధాన రోడ్డుపై విద్యుత్తు స్తంభాలను రోడ్డుకు అడ్డంగా వేశారు. ఆ దారిన వెళ్లే వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయం లోపల ఖాళీగా స్థలం ఉన్నా.. ఇలా రోడ్డుపై వేసేశారు.

- ఈనాడు, అనంతపురం



రోడ్డుకు అడ్డంగా వేసిన స్తంభాలు